నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

పేజీలు 8

ఆదివారం | 22 ఫిబ్రవరి 2026







## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం

**-వైసిపి కుటిల కుట్రల నుంచి ఏపీని కాపాడాలని**

**కడప రాయునికి కూటమి నాయకుల పూజలు**

**కడప రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులను అడ్డుకుంటూ వైసీపీ చేస్తున్న రాజకీయ కుటిల, కుట్రల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని శుక్రవారం దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు భూకేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, బాలకృష్ణ యాదవులు పూజలు నిర్వహించి స్వామిని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాసనమండలి లోకి తిరుమల వెంకటేశ్వర స్వామి రాగి వైసిపి ఎమ్మెల్సీలు సభను అపవిత్రం చేయడం అత్యంత అమానుసమని, ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్న వారికి దైవ శిక్ష తప్పదని మరి,మరి

మిగతా 2లో

## మండపం టిటిడిది మాయ ఆకేపాటిది

**-మనుషుల సొమ్మే కాదు దేవుని సొమ్ము కాజేసే నైజం వైసీపీ నాయకులది...**

**-దేవుడి పేరు చెప్పి భూములు ఆకేపాటి కాజేయలేదా ?**

**- 56/1 సర్వే నెంబర్ లో ఉన్న భూమి మీకు ఎలా వచ్చింది...**

**- వెంకటేశ్వర స్వామి కే పంగనామాలు పెట్టిన చరిత్ర వైసిపి నేతలది**

**-రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆకేపాటి ఎస్టేట్లో ఉన్న కళ్యాణ మండపం టీటీడీదా - ఆకేపాటిదా అని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రశ్నించారు. శనివారం నాడు పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనుషుల భూములనే కాకుండా దేవుడికి ఇచ్చిన భూములను కూడా కాజేసే వైసీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, విమర్శించారు. రాజంపేట ఎమ్మెల్యేగా ఉన్న ఆకేపాటి అమర్నాథరెడ్డి ఏకంగా వెంకటేశ్వర స్వామికి నామాలు పెట్టి టిడిపి నాయకుల టిడిపి నాయకుల పోరాటంతో తిరిగి తప్పు తెలుసుకుని దేవుని భూమిని తిరిగి రాసిచ్చారని,మరి దేవుని విషయంలో తప్పు చేసింది నువ్వు కాదా ఆకేపాటి అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆకేపాటికి పలు ప్రశ్నలు వేశారు.సర్వేనెంబర్ 56/1 లో ఐదు ఎకరాల 60 సెంట్లు మీకు ఎలా వచ్చింది,R S R ప్రకారం ఉన్న వ్యక్తులకు మీకు సంబంధం ఏంటి, వారి దగ్గర మీరు భూములు కొన్నారా లేక దౌర్జన్యంగా కొట్టేశారా, 2021 సంవత్సరంలో ఆభూమిని టీటీడీకి డాక్యుమెంట్ నెంబర్ 2096/21 లో రాసియ్యలేదా,మరి టీటీడీకి రాసిచ్చిన భూమిని తిరిగి మీ భార్య పేరుతో 2023వ సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ 1721/23 లో ఎలా రిజిస్టర్ చేసి ఇచ్చావ్. నువ్వు దేవ దేవునికి చేసిన మోసాన్ని పసిగట్టి టిడిపి నాయకులు చేసిన పోరాటం వల్ల తిరిగి టీటీడీ పేరుతో 2025 వ సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ 1383/25 లో రాసియ్యలేదా, స్వయంగా ఎన్నికల అఫ్టవిట్లో నే ఆకేపాటి ఈ విషయాన్ని పొందుపరిచారు.మరి టీటీడీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపం కోసం నిధులు కేటాయించిందని,అయితే నేటికీ ఆ కళ్యాణ మండపం ఆకేపాటి ఎస్టేట్ కాంపౌండ్ లోనే ఉండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. టీటీడీ నిధులతో నిర్మించిన కళ్యాణ మండపము కూడా మీ కబ్జాకబంధహస్తాలలో ఇరుక్కుపోయిందని, ఇప్పటికీ అది ప్రజలకు అందుబాటులోకి రాలేదని, మరి ఆకేపాటి కాంపౌండ్ లో టిటిడి కళ్యాణమండపం ఎందుకు ఉందో తెలపాలని ఆయన ప్రశ్నించారు. కోట్ల

మిగతా 2లో

## అలవాటుగా ఇళ్లలో చోరీలుచేసే నేరస్థుడి అరెస్టు

**- దొంగిలించిన బంగారు ఆభరణాలు మరియు మోటార్ సైకిల్ స్వాధీనం**

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో అలవాటుగా ఇళ్లలో చోరీలు చేసే నేరస్థుడి అరెస్టు చేసి, అతని నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు మరియు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని ఏఎస్పీ విభూకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం, పెన్నా నగర్ కు చెంది, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని చెక్‌పోస్ట్ ప్రాంతం, వాటర్ ట్యాంక్ సమీపంలో నివసిస్తున్న షేక్ నౌమాన్ అలియాస్ మస్తాన్ రాత్రి వేళల్లో ఇంటి వారు నిద్రలో ఉన్న సమయంలో నివాస గృహాలను లక్ష్యంగా చేసుకునే విధంగా నేరాలు చేసేవాడని, భద్రతా సదుపాయాలు తక్కువగా ఉన్న ఇళ్లను ముందుగా గమనించి, ఇనుప గ్రిల్స్ ద్వారా తలుపుల గడియలను తిప్పడం లేదా ఇనుప రాడ్ల సహాయంతో తాళాలు విరగదెబ్బ కొట్టి లోపలికి ప్రవేశించేవాడని వివరించారు. అనంతరం అల్మారాలు, లాకర్లు వెతికి బంగారు ఆభరణాలు మరియు నగదును దొంగిలించి, వాటిని సులభంగా అమ్మి డబ్బు సంపాదించేవాడని తెలిపారు. కొన్ని

మిగతా 2లో



## వల్లూరులో యూరియా పంపిణీ ప్రారంభం

**రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన**

**అధిక యూరియా వాడకంపై నిపుణుల హెచ్చరిక**

**రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం - రైతు సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం**

**రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి..**



**వల్లూరు మేజర్ న్యూస్:** వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ)లో శనివారం ఉదయం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సొసైటీ చైర్మన్ మరియు వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు, అర్హులైన రైతులు తమ పాసుబుక్ మరియు ఆధార్ కార్డు తీసుకుని వచ్చి నమోదు చేసుకుని యూరియాను పొందారు, మహిళా రైతులకు స్వయంగా యూరియా సంచులు అందజేసి పుత్తా నరసింహారెడ్డి రైతుల పట్ల తన నిబద్ధతను చాటారు, ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులు అవసరమైన పరిమితిలో మాత్రమే యూరియాను వాడాలని సూచించారు, ఎంత వాడాలి ఎలా వాడాలి అనే విషయాలు తెలుసుకుని వినియోగిస్తే మంచి దిగుబడి రావడంతో పాటు భూమి సారాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు, అధికంగా యూరియా వాడటం వల్ల భూమి నాణ్యత తగ్గిపోవడంతో పాటు భవిష్యత్తులో పంటలపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు, ప్రతి రైతు తన అవసరానికి తగినంత మాత్రమే తీసుకుని వినియోగించాలని కోరారు, వల్లూరుకు అదనంగా మరో యాభై టన్నుల యూరియా తెప్పించాలని అధికారులకు తెలిపారు, రైతులకు

మిగతా 2లో



## తిరుమల లడ్డు వివాదంలో వైసిపి చేసిన తప్పు భగవంతుడు క్షమించడు

### -చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు

**చిట్వేలి, మేజర్ న్యూస్:**తిరుమల లడ్డు వివాదంలో వైసిపి చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కుయుక్తులు చేయడం చూస్తే ఆశ్చర్యం కలుగుతుందని అసెంబ్లీ, శాసనమండలి సాక్షిగా వైసీపీ సభ్యులు తాము చేసిన తప్పుని అధికార పార్టీ మీద దురద చల్లే ఉద్దేశంలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని గౌరవ సభ్యులు చెప్పులు వేసుకుని స్వామివారి ప్లకాడ్ల రూపంలో చూపుతున్నారని చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, విమర్శించారు. శనివారం, చిట్వేలి మండల పరిధిలోని కె ఎస్ అగ్రహారంలో వెలసిన వెంకటేశ్వర స్వామి, టిడిపి నాయకులతో కలిసి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడిపై రాజకీయాలు చేస్తే ఆ కలియుగ దైవం చూస్తూ ఉండడని వైసీపీ నాయకులు గౌరవ సభలో చెప్పులు వేసుకుని స్వామివారిని ప్రదర్శన చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ సభ్యులకు విముక్తి కలిగించి మంచి బుద్ధి ప్రసాదించాలని టిడిపి నాయకులతో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మోసాటి పెంచల్ రెడ్డి, మన్నూరు సుధీర్ రెడ్డి, మించల బాలకృష్ణ యాదవ్, వెంకటేష్, హరిబాబు, చేతిపట్టు మురళి, హరినాథ్ రెడ్డి, బాలు రెడ్డయ్య నాయుడు, కస్తూరి శివప్రసాద్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్, నగదు స్వాధీనం

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామ సమీపంలో శనివారం జూదమాడుతున్న ఏడు మందిని అరెస్టు చేసినట్లు అర్బన్ సిఐ సీతారామరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో జూదం ఆడుతున్న లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ బసవరాజు వల్లి గోపాల్ రెడ్డి రామాంజనేయులు మల్లారెడ్డిని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి 17600 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగిన ఉపేక్షించేది లేదన్నారు. పులివెందుల మండల పరిధిలోని ఏ గ్రామాలలో ఆడినట్లు తెలిసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు

## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకు వస్తున్న 20 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడిలు రాకుండా అడ్డుకోవాలని, పారిశ్రామికవేత్తలలో భయాందోళనలను సృష్టించడమే వైసీపీ ఏకైక లక్ష్యంగా పెట్టుకొందని, వైసిపి తీరుపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. అంబటి రాంబాబు వంటి స్నేహితులు చేస్తున్న వ్యాఖ్యలు, వైసిపి కార్యకర్తలు సృష్టిస్తున్న విధ్వంసం రాష్ట్ర ప్రగతికి ఆటంకంగా మారాయని, చివరకు హెరిటేజ్ వంటి సంస్థను కూడా రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం వారి దుష్ట బుద్ధికి నిదర్శనం అని చెప్పారు. ఏదో రకంగా ప్రభుత్వాన్ని అబాసు పాలు పాలుపాలు చేయాలని చూస్తున్న వైసీపీ నేతల తీరుపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం కోసం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను దెబ్బతీయాలని చూస్తున్న కుట్ర దారుల నుండి రాష్ట్రాన్ని కాపాడాలని స్వామిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండపం టిటిడిది- మాయ ఆకేపాటిది

**(మొదటి పేజీ తరువాయి)**రూపాయలతో నిర్మించిన కళ్యాణమండపం ప్రజలకు అందుబాటులో లేకుంటే మరి ఎవరి కోసం ఆ కళ్యాణ మండపం నిర్మించారని ఆయన ప్రశ్నించారు. దేవుని పేరుతో దోచుకొని తిరిగి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారనీ,ఆకేపాటి ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా మీ దోపిడి స్పష్టం చేస్తున్నాయన్నారు.తప్పు చేసిన వారికి శిక్ష తప్పదనీ,దేవుని గురించి మాట్లాడే అర్హత ఆకేపాటికి గాని వైసీపీ నాయకులకు గానీ లేదని ఆయన తెలియజేశారు. ఆకేపాటి భూ దందాపై చర్యలు తప్పవనీ,వైసిపి నాయకుల భూ దందా పై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దేవునితో రాజకీయం చేస్తే గత ఎన్నికల కంటే దారుణంగా వైసీపీ పరిస్థితి ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బనర్సయ్య నాయుడు,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ చంద్రమౌళి,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,తదితరులు పాల్గొన్నారు.

## అలవాటుగా ఇళ్లలో చోరీలుచేసే నేరస్థుడి అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి)**సందర్భాల్లో పార్క్ చేసి ఉంచిన మోటార్ సైకిళ్లను కూడా దొంగిలించి తప్పించుకునేందుకు ఉపయోగించేవాడని, దొంగిలించిన ఆస్తులను తెలియని వ్యక్తులకు అమ్మడం లేదా ఇతర పట్టణాల్లో విక్రయించడం చేసేవాడు. పోలీసుల గుర్తింపును తప్పించుకునేందుకు ప్రొద్దుటూరు మరియు రాయచోటిల మధ్య తరచుగా నివాసం మారుస్తూ ఉండేవాడని వివరించారు. ఇతనిపై ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీసు స్టేషను నందు సస్పెక్ట్ షీట్ కూడా ఉన్నదని తెలిపారు. కాగా టూ టౌన్ ఎస్సై మహబూబ్ బాషా కు రాబడిన సమాచారం మేరకు పట్టణ పరిధిలోని ఎర్రగుంట్ల బైపాస్ రోడ్ వద్ద మోదంపల్లి క్రాస్ రోడ్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, పై పేర్కొన్న షేక్ నౌమాన్ అలియాస్ మస్తాన్ ను శనివారం అదుపులోకి తీసుకుని, ముద్దాయి వద్ద నుండి సుమారు 30.500 గ్రాముల బరువైన ఒక బంగారు నల్లపూసల గొలుసు, సుమారు 29 గ్రాముల ఒక సాధారణ బంగారు గొలుసు, సుమారు 3.200 గ్రాములు రాళ్లు పొదిగిన ఒక బంగారు ఉంగరం, సుమారు 2.00 గ్రాముల రాళ్లు పొదిగిన ఒక బంగారు ఉంగరం బరువు, సుమారు 3.600 గ్రాముల ఒక సాధా బంగారు ఉంగరం బరువు, ఏపీ 21 సిజి 8662 నెంబర్ గల పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కాగా ఈ బంగారు ఆభరణాల మొత్తం విలువ రూ. 2,40,000/- మరియు మోటార్ సైకిల్ విలువ రూ. 40,000/-, మొత్తం కలిపి రూ. 2,80,000/- అని తెలిపారు. దర్యాప్తులో భాగంగా, ముద్దాయి ప్రొద్దుటూరు మరియు ఇతర పట్టణాల్లో పలు ఆస్తి నేరాలకు పాల్పడిన అలవాటుగా నేరాలు చేసే వ్యక్తి అని వెలుగులోకి వచ్చిందని, ఇదే విధంగా 2026 జనవరి నెలలో ప్రొద్దుటూరు పట్టణంలోని బాలాజీనగర్ -- 2 ప్రాంతంలో పై పేర్కొన్న బంగారు ఆభరణాల దొంగతనానికి పాల్పడ్డాడని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు ఇళ్లలో చోరీలు నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇళ్లను సరిగా తాళాలు వేసుకోవడం, విలువైన వస్తువులను భద్రమైన లాకర్లలో ఉంచడం, సాధ్యమైనచోట సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వాహనాలను భద్రతా ఏర్పాట్లు లేకుండా నిర్లక్ష్యంగా వదిలివేయకూడదని సూచించారు. తమ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణ, ఆస్తి రక్షణలో పోలీసు శాఖ వేగంగా స్పందిస్తుందని తెలిపారు. కేసును ఛేదించి, ముద్దాయిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నందుకు ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్స్ మహబూబ్ బాష, రాఘవేంద్రా రెడ్డి మరియు సిబ్బందిని ప్రశంసించారు.

## వల్లూరులో యూరియా పంపిణీ ప్రారంభం





**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులను రాజులుగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు, రైతన్నలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు, అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు అగ్రికల్చర్ ఏడి నరసింహారెడ్డి మరియు ఏవో కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి యూరియా అధిక వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రభుత్వం రూపొందించిన అవగాహన పోస్టర్ను విడుదల చేసిన పుత్తా, ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏడి నరసింహారెడ్డి మాట్లాడుతూ అధిక యూరియా వాడకం పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు, మొక్కలు మొదట పచ్చగా కనిపించినప్పటికీ దిగుబడి నాణ్యత తగ్గుతుందని అన్నారు, మొక్కలు బలహీనంగా మారి చీడపీడల దాడికి గురయ్యే అవకాశాలు పెరుగుతాయని వివరించారు, పంట ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం కూడా తగ్గిపోతుందని చెప్పారు, నేలపై ప్రభావం గురించి వివరిస్తూ మట్టిలో ఉండే సూక్ష్మజీవులు నశిస్తాయని మట్టి చౌడు పెరుగుతుందని ఇతర పోషకాల శోషణ తగ్గిపోతుందన్నారు, భూగర్భ జల కాలుష్యం పెరిగి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు, జలాశయాల్లో ఆల్గే అధికంగా పెరిగి ఆక్సిజన్ స్థాయి తగ్గిపోవడం వల్ల ఇతర జీవుల మరణం సంభవించే ప్రమాదం ఉందని చెప్పారు, వల్లూరు ఏవో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాల ఆధారంగా మాత్రమే యూరియాను వాడాలని సూచించారు, సమతుల్య ఎరువుల వినియోగంతోనే పంటలు ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడి ఇస్తాయని వివరించారు, తక్షణ లాభం కోసం అధిక యూరియా వాడటం దీర్ఘకాలంలో నేలనీటిని నాశనం చేస్తుందన్నరు, పర్యావరణ పరిరక్షణ రైతుల బాధ్యత కూడా అని తెలిపారు, వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అవసరం ఉన్న ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, రైతులు అవసరానికి మించి ఎరువులు వాడకుండా శాస్త్రీయ విధానాలను పాటించాలని కోరారు, సంఘం ద్వారా రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్, రామమూర్తి, ఏఈఓ సుబ్బ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రేమ్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు జయ సుబ్బారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, కొప్పుల చిట్టిబాబు, మద్దూరి సురేష్, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, దర్శ వెంకట సుబ్బరాయుడు, ఇసుకపల్లి చిలుమూరు వెంకటసుబ్బారెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, ఆకుల శ్రీనివాసులు, మాధవరెడ్డి, భాకరాపురం టిడిపి నాయకుడు నాగ సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నిమ్మకాయల రమణారెడ్డి, శంకర్ రెడ్డి, ధూళి రవి, మధుసూదన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, పుల్లారెడ్డిపేట శివారెడ్డి, చెరువు కింద పల్లి ప్రతాపరెడ్డి, సదాశివారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు..

## చెత్త రహిత గ్రామమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎంపీడీవో






**చెన్నూరు మేజర్ న్యూస్ :** చెన్నూరులో "స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమంలో భాగంగా జీరో లిటర్ గవర్నన్స్ కార్యక్రమాన్ని మూడవ శనివారం ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ లో మానవ హారంగా ఏర్పడి ప్రజలకు చెత్త రహిత సమాజం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పరిసరాల్లో చెత్త సేకరణ, తడి-ఎండు చెత్త వేర్పాటు పై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు,కాలనీలు మరియు ప్రధాన వీధుల పరిశుభ్రత వంటి అంశాలపై వివరించారు."పరిశుభ్రతే ప్రగతికి పునాది. స్వచ్ఛమైన చెన్నూరు– స్వర్ణ ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు చేసి,చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరం గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు తమ విద్యార్థులతో కలిసి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం (ఎస్ డబ్ల్యూపిసి షెడ్)ను సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వర్మికం పోస్ట్ ద్వారా చెత్త నుంచి సంపద ఎలా తయారు చేస్తారో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పశువుల మేతగా టమోటా

**-ధరలు లేకపోవడంతో టమోటాలను పశువుల మేతగా వదిలేసిన రైతులు**

**సంబేపల్లి మేజర్ న్యూస్:** టమోటా పంటకు ధరలు విపరీతంగా పడిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులతో పాటు కూలీ కూడా రాకపోవడంతో తోటల్లో కాయలను అలాగే వదిలేశారు మరి కొంతమంది రైతులు పశువుల మేతగా వదిలేశారు ఎకరా పొలంలో టమోటా పంట సాగు చేయాలంటే రూ 50 వేలకు పైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు పంట దిగుబడి ఉన్నప్పుడు ధరలు లేకపోవడంతో చేసేది ఏమీ లేక అలాగే వదిలేస్తున్నారు మండల పరిధిలోని మోట కట్ల కు సమీపంలో సుమారు 10 ఎకరాల పొలంలో గొర్రెలను వదిలేశారు తోటలో కాయలు విపరీతంగా ఉన్నాయి అయినా ధరలు లేకపోవడంతో కోతలు కోయలేక అలాగే వదిలేయడం జరిగిందని రైతులు చెబుతున్నారు ప్రభుత్వం గిడ్డంగి కేంద్రాలు ఏర్పాటు చేస్తే కొద్దిరోజులు పంటను నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని రైతులు కోరుతున్నారు

## మాతృమూర్తులదే మాతృభాషా రక్షణ బాధ్యత



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** పిల్లలకు చిన్న తనం నుండే మాతృభాష పట్ల మమకారం కలిగించడంలో తెలుగు భాష పరిరక్షణలో మాతృమూర్తుల బాధ్యత ఎంతో ఉందని ప్రముఖ సాహితీవేత్త జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం మునిసిపల్ పార్కులోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని తెలుగు చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అప్పుడే సరైన న్యాయం కలుగుతుందని ఆయన అన్నారు . ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి నాగ చలపతిరావును సన్మానించారు. ఈ సమావేశంలో కొత్తపల్లి శీను, కంభం పాములేటి బాలగంగాధర్ తిలక్ కాలే దేవానంద్ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు .

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన ఏపీటీఎఫ్ నాయకులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఎపిటిఎఫ్ పోరుమామిళ్ల జోన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పోరుమామిళ్ల మండలంలోని టేకురపేట ఉన్నత పాఠశాల, పోరుమామిళ్ల జడ్పీ మెయిన్ స్కూల్, గిరినగర్ స్కూల్, పుల్లవీడు స్కూల్, రామాపురం, కలసపాడు మండలంలోని శంకవరం ఉన్నత పాఠశాల, యస్ ఎ కాశినాయన మండలం వంకమర్రి పాఠశాల, బి కోడూరు మండలం గోవిందాయ పల్లె ఉన్నత పాఠశాలల విధార్థులకు అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివి పాఠశాలకు ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అలాగే మంచి మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. వి . శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యక్షులు జి .గురయ్య, భాస్కరరెడ్డి సురేంద్రనాథ్రెడ్డి . శ్రీను, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి, అన్వర్, వెంకటకృష్ణారెడ్డి, సుగుణరావు, రమణ, జయరామిరెడ్డి, ఆసిస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**తొండూరు మేజర్ న్యూస్ :** నేటి నుండి మూడు రోజులు 22.02.2026వ తేదీ నుండి 24.02.2026 అనగా ఆదివారం నుండి మంగళవారం వరకూ వరకు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 15:00గంటల వరకు టవర్ **work** కారణంగా 33/11K V సంతకొవ్వూరు ంబఎ ర్ఫ్ఆశీఅ, పరిధిలోని సంతకొవ్వూరు రూరల్ వ్యవసాయ ఫీడర్లో విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ వి. బాలసంజీవులు ఒక ప్రకటనలో తెలిపారు .దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరడమైనది

# కోళ్ల ఫారాలపై దొంగలు పడ్డారు

**-ఎగువగొట్టి వీడు, గోరం చెరువు పంచాయతీలలో 8 లక్షలు విలువచేసే 95 కోళ్లు చోరి**

**-వరుస చోరీలతో హడలి ఎత్తుతున్న కోళ్ల పెంపకం దారులు.**






**గాలివీడు,మేజర్ న్యూస్:** మండలంలోని ఎగువగొట్టి వీడు, గోరాన్ చెరువు పంచాయతీలలో గాలివీడు రాయచోటి ప్రధాన రహదారికి ప్రక్కన ఉన్న రెండు కోళ్ల షెడ్డులలో ఎనిమిది లక్షలు విలువ చేసి 95 జాతి కోళ్ల చోరీ అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే ఎగువగొట్టివేడు పంచాయితీ గాలివీడు రహదారికి ప్రక్కన రమేష్ అనే వ్యక్తి కోళ్ల ఫారాన్ని ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈనెల 17వ తేదీ తెల్లవారుజామున 2.40 గంటలకు నలుగురు దుండగులు ముఖానికి మాస్కులు ధరించి కోళ్ల షెడ్డులోకి ప్రవేశించి నట్లుగా సీసీ కెమెరాలు నమోదయిందన్నారు. దాదాపుగా 2 లక్షలు విలువ చేసి 15 జాతి కోళ్లను చోరీ చేసినట్లుగా బాధితుడు పేర్కొన్నా రు. అదేవిధంగా గోరాన్ చెరువు పంచాయతీ బీసీ కాలనీకి సమీపం లోని గాలివీడు రాయచోటి రహదారి పక్కన దాసరి చిన్ రెడ్డి కోళ్లఫారాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. గత రెండు నెలల క్రితం అతని కోళ్ల ఫారం నుంచి ఆరు లక్షల విలువ చేసి 85 జాతి కోళ్లను దొంగలు తీసుకువెళ్లినట్లు బాధితుడు పేర్కొన్నారు. దొంగలు కోళ్లను తీసుకువెళ్లినట్లు సీసీ కెమెరాలో కూడా రికార్డ్ అయినది. ఆ సమయంలోనే దాసరి చిన్ రెడ్డి కోళ్ల చోరీ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ ఇంతవరకు దొంగలు దొరకలేదు. కోళ్ల ఫారాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ దొంగలు ముసుగులు ధరించి దర్జాగా కోలన్ ఎత్తుకొని పోతున్నట్లు సీసీ కెమెరాలు రికార్డ్ అయినది. బాధితులు ఇరువురు కూడా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కోళ్లను తెలిసిన వ్యక్తులే స్థానికులే తీసుకువెళ్లినట్లు బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల ఫారాలలోచోరీలకు పాల్పడ్డ వారిని గుర్తించి వారిపైన కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు పేర్కొన్నారు.

### చోరీలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి

**మచ్చ.రమేష్, కోళ్ల ఫారం యజమాని,ఎగువగొట్టివీడు.**



గల్ఫ్ దేశాలకు వెళ్లి కూడబెట్టుకున్న సొమ్ముతో సొంత ఊర్లో పొట్టేళ్ళు,జాతి కోళ్లు వ్యాపారం చేసుకుందామని పాడి రైతుగా మారాను. అయితే ఆదిలోనే ఇలా కోళ్లు చోరీకి గురవ్వడం బాధిస్తోంది. చోరీ ప్రయత్నంలో దుండగుల చేతిలో మా కుటుంబ సభ్యులకు హాని జరిగివుంటే పరిస్థితి ఏంటనేది అంచనా వెయ్యలేకపోతున్నాము. రక్షణ కోసం షెడ్ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా చోరీలను అరికట్టలేకపోతున్నాం. వెంటనే పోలీసులు తగిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చెయ్యాలి.

## స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రపై అవగాహన

**- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు**



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రపై విధ్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర హజరై మాట్లాడారు. అలాగే సిహెచ్ఓ వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ లు ఆరోగ్యం, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పలు అంశాలపై అవగాహన కల్పించి, సమాజ నిర్మాణంలో బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిటీయంలో స్వచ్ఛ రథం ప్రారంభం



**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** మండల కేంద్రం పిటియంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎంపీడీవో ప్రతాప్ రెడ్డి. టిడిపి నాయకులు బూర్లపల్లి సుధాకర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి గూటం ఈశ్వరప్ప. సర్పంచ్ రెడ్డప్ప రెడ్డి. అధికారులు టిడిపి నాయకులతో కలిసి శనివారం స్వచ్ఛ రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పిటీయం మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ వాహనం పర్యటిస్తుందని ప్రజలు ఇళ్లలోని పోడి చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథానికి అందచేసే దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రకటన

**ఒరిజినల్ మార్క్ లిస్టులు పోయినవి**

**వల్లూరు గ్రామానికి చెందిన కొప్పల జగరయ్య కుమారుడు కొప్పల ప్రసాద్ తన ఇంటి నుంచి జిరాక్స్ కోసం జిరాక్స్ సెంటర్‌కు ఒరిజినల్ టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు తీసుకెళ్తుండగా ఎక్కడో పడిపోవడం జరిగింది, చుట్టుపక్కల కనిపించలేదు, ఎవరికైనా దొరికి ఉంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి ఇవ్వగలరు 9052574175.**

**CHANGE OF NAME**

I, KHOKER NASEEMA KHANUM (Old Name) R/O 8/726-27, Afsar Khan Colony Almaspeta Vakkala Peta Kadapa 516001.AP. here by change my name As KHOKER NASEEM KHANAM W/O KHOKER MASARATH ALI KHAN (New Name) Hence, I am known and may be called as KHOKER NASEEM KHANAM

**CHANGE OF NAME**

I, SHAIKH ZAID AHMED (Old Name) R/O. 45/25-A, BOSE NAGAR RAYACHOTY. 516269 AP. here by change my name and Surname As SHAIK ZAID AHAMED S/O SHAIK KHADEER BASHA (New Name) Hence, I am known and may be called as SHAIK ZAID AHAMED

# తొండూరులో అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బి.టెక్ రవి



**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరు మండల కేంద్రంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీ బి.టెక్ రవి పర్యటించి, పలు అభివృద్ధి పనులను మరియు ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలి ంచారు. ఈ పర్యటనలో భాగంగా తొండూరు గుండా వెళు తున్న నేషనల్ హైవే (చీఎ) రోడ్డు విస్తరణ పనులను తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘు నాథరెడ్డితో సహా పరిశీలించారు. అభివృద్ధి పనులు పారదర్శకంగా,నాణ్యతతో జరగాలని, ప్రయాణి కులకు స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని ఎస్సీ కాలనీని సందర్శించిన బి.టెక్ రవి , అక్కడి దుర్భరమైన డ్రైనేజీ వ్యవస్థను పరిశీ లించారు కాలువలు పూడికపోయి, మురుగు నీరు రోడ్లపైనేప్రవహిస్తుండటంవల్లప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను చూసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. తక్షణమే ఎస్సీ కాలనీలో పూడికతీత పనులు చేపట్టి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బందికి శిక్షణ




**పులివెందుల మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పులి వెందుల పురపాలిక సంఘ పరిధిలోని పర్యావరణ కార్యదర్శులకు, సంక్షేమ కార్యదర్శకులకు ,మౌలిక సౌకర్యాల కార్యదర్శులకు, పారిశుధ్య మేస్త్రీలకు, పులివెందుల పురపాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన మరియు స్వచ్ఛ సర్వేక్షన్ వంటి అంశాలపై ఒక్కరోజు పూర్తిస్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి శిక్షకులుగా . డా కె.శీనివాసు , మధుకర్ వచ్చి శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పురపాలక ఛైర్మెన్ వరప్రసాద్ మరియు కమీషనర్ శ్రీ.ముని కుమార్ ఈ శిక్షణ తరగతుల ను ప్రారంభిస్తూ ప్రతి ఉద్యోగి తమసామర్థ్యాలను ఎల్లవేళలా మెరుగుపరుచు కోవాలన్నారు. బెస్ట్ ప్రాక్టీసెస్ నేర్చుకుంటూ తన వృత్తిలో తమదైన ముద్రను వేసుకోవాలని, అందుకు ఇలాంటిశిక్షణతరగతులుఎంతో ఉపయోగపడతా యని కావున ఈ శిక్షణ తరగతులు వినియోగించు కోవాలన్నారు.అలాగేవివిధఅంశాలపైచర్చా కార్యాక్ర మం,ప్రదర్శనా నమూనా లో అత్యంత ఆసక్తి దాయ కంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెనగలూరు మండలంలో స్వచ్ఛ రథం ప్రారంభం



**పెనగలూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛ రథం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యవంతమైన, సౌకర్యవంతమైన జీవనం అందిం చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలుచేపడుతోంది.అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛభారత్ కార్యక్రమం స్ఫూర్తితో ఏపీప్రభుత్వంస్వచ్ఛాంధ్రకార్యక్రమం ప్రవేశపెట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అరికట్టాలనే ఉద్దేశంతో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతి నెల మూడో శనివారం పంచాయతీల్లో , పట్టణాలలో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపడుతున్నారు. అయితే స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లెల్లోకి కూడా తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఏపీ పంచాయతీరాజ్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.స్వచ్ఛ రథం వద్ద చెత్త అందించిన వారికి.. ఆ చెత్తకు సమానమైన నిత్యావసర సరుకులను ఉచితంగా అందిస్తారుఈ ప్రత్యేకంగా రూపొందించిన వాహనాలు గ్రామ స్థాయిలోపనిచేస్తాయి, పొడితడి చెత్తను సేకరిస్తాయి. అనిఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు అందరూసద్వినియోగంచేసుకోవాలనిఆయన కోరా రు కార్యక్రమంలో జూ.నరేష్ బాబు, రాంప్రసాద్ నాయుడు,తాటిపోయినదాన,కోలా మురళి మరియు టిడిపిసీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నివాస పరిసరాల పరిశుభ్రత,స్వచ్ఛమైన పరిపాలనపై విద్యార్థులచే భారీ ర్యాలీ

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** నివాస పరిసరాల ప్రాం తాలలోపరిశుభ్రత మరియు స్వచ్ఛమైన పరిపాలన పైవిద్యార్థులచే ప్రజలకు అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించినట్లుమున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర –స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బద్వేల్ పురపాలక సంఘం నందు గల కోట వీధిలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరామిరెడ్డి పాఠశాల సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరిగినది.ఈ నెల థీమ్ "పరిసరాల పరిశుభ్రత మరియు పరిపాలన పై విద్యార్థుల భారీ ర్యాలీ నిర్వహించ మన్నారు.మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.అని జీరో లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమం ద్వారా రోడ్లు, మార్కెట్లు, ప్రజా ప్రదేశాలు చెత్త రహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మెప్మా సిఎంఎం కళ్యాణ్ బాబు , సిఓ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రమణయ్య , ఇంచార్జి టిఓబీఓ నరసయ్య, ఆర్పీలు,ప్రజలు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

# టిడిపి నాయకుడు భౌతికాయానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం చింతలచెరువు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు గాజులపల్లె చంద్రశేఖర్ రెడ్డి మరణ వార్త తెలుసుకుని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కే. విజయమ్మ వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకొని ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులు కోల్పో యామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అనం తరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతినితెలియజేసినారు,ఈసందర్భంగా విజ యమ్మతో పాటు బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోషన్న , ఏపీ రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి , కడప పార్ల మెంట్ ఆర్గనైజింగ్ అధ్యక్షులు బైసాని ప్రతాపరెడ్డి నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# మాతృభాషతోనే విద్యార్థులకు సంపూర్ణ పరిజ్ఞానం

## – బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాటా డుతూ విద్యార్థులకు మాతృభాషలో బోధించినప్పుడు మాత్రమే జ్ఞానం బాగా పెరుగుతుందని పేర్కొన్నారు.అందువలన ప్రపంచంలోని ప్రతి భాషా వ్యవహర్తలకు తమదైన మాతృభాషలో చదువుకునే అవకాశం ఉం డాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్,డాక్టర్ శ్రీనివాస్ దేరంగుల,డాక్టర్ జిన్నారెడ్డి ఇతర అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులు అధ్యాపకులు అందరూ కలిసి స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేసి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు.

# వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని పలు ప్రాంతాలలో శనివారం జరిగిన వివాహ శుభకార్యాలకు టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యులు శ్రీని వాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆశీర్వదించారు.శుభకార్యాలకు విచ్చేసినశ్రీనివాసరెడ్డిని పెళ్లి పెద్దలు,కుటుంబసభ్యులుఆత్మీయంగాఆహ్వానించారు.వారితోకలిసి కాసేపు ముచ్చటించిన ఆయన, కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి అన్నారు.మండల పరిధిలోని చెన్నూరు2 అంగ న్వాడి కేంద్రంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలపై వివరించారు.ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు.తక్కువ వయసులో వివాహం జరిగితేగర్భధారణ,ప్రసవ సమయంలోఅనేకఆరోగ్యసమస్యలు ఎదురయ్యే అవకాశముందనితెలిపారు.అలాగేచిన్నవయసులోమానసికంగా ,శారీర కంగా దృఢంగా ఉండరని పేర్కొంటూ,బాల్య వివాహాలను నివారి ంచేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్వైజర్‌సుబ్బరామయ్య, ఏఎన్ఎంలు మహేశ్వరి,రెడ్డమ్మ,వెంకట తులసి,అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ఆరోగ్యంపోషణ పై ప్రత్యేక అవగాహన సమావేశం

### ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంపై మహిళల్లో చైతన్యం

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కడప జిల్లా, పెండ్లిమర్రి మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ)తో సమన్వయంగా ఫుడ్ బాస్కెట్ ఎఫ్.ఎన్.హెచ్.డబ్ల్యూ) సమావేశం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు (ఎస్‌హెచ్‌జీ సభ్యులు) మరియు మహిళా రైతులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం మరియు పోషణ అంశాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. సమతుల ఆహారం, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల వినియోగం కుటుంబ ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్యంగాప్రకృతివ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులు రసాయన అవశేషాలు లేకుండా ఉం డటంవల్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. అలాగేనిత్యజీవితంలోప్రకృతివ్యవసాయ ఉత్పత్తు లను వినియోగించడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు పోషకాహార లోపాలను నివారించవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పంటల పోషక విలువలు, వాటి వినియోగం వల్ల కలిగేఆరోగ్య ప్రయోజనాల గురించి మహిళా సంఘసభ్యులు మహిళారైతులకుసమగ్రంగా అవ గాహన కల్పించారు.ఈ కార్యక్ర మానికి డీఆర్‌డీఏ నుండిఏపి.డీ. శ్రీప్రసాద్, ఐ.బి ఏ.పీ.ఎంరాధిక, డీ.ఎల్.ఎం.పి.శ్రీమతి వసంత కుమారిహాజరై కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.ఈ కార్యక్ర మం ద్వారా గ్రామీణ మహిళల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొంది ంచడంతో పాటు ప్రకృతివ్యవసాయఉత్పత్తులవినియోగంపై అవగా హనమరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# తెలుగు అధ్యాపక, ఉపాధ్యాయలకు ఘన సన్మానం



### – అనుబంధాల పెంపుపై మాతృభాషా ప్రముఖ పాత్ర

**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగు అధ్యాపక, ఉపా ధ్యాయలను మాజీ ఎంపీ, ఏపిసిసి నేత డా. తులసిరెడ్డి ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా ఏర్పాటు చేశారు. అధ్యాపక, ఉపాధ్యాయులైన ట్రిపుల్ ఐటీ తెలుగు ప్రొఫెసర్ డా.సుధా, జడ్పీ పాఠశాలల్లోని తెలుగు ఉపా ధ్యాయులు శశికళ, ఉషారాణి, శ్రీలక్ష్మి, శ్రీనివాసులు లను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలను పెంచడంలో మాతృభాషా ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. 2500 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన భాష, దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు ప్రస్తుతించారన్నారు. ఈ కార్యక్ర మంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండ్లిమర్రిలో 'స్వర్ణ రథం' ప్రారంభించిన డిడిఓ మైధి



### పాల్గొన్న ఎంపీడీవో, ఎంఈఓ

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** అంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రతినెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టే "" స్వర్ణ ఆంధ్ర,, స్వచ్ఛ ఆంధ్ర "" కార్యక్రమంలో భాగంగా కడప డిడిఓ. మైథిలి శనివారం నాడు పెండ్లిమర్రి మండలం ప్రజా పరిషత్ నుండి స్వచ్ఛ రథాన్ని ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి మరియు పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి పెండ్లిమర్రి నాలుగు రోడ్ల కూడలి యందు మానవహారంగా నిలబడి "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కడప డి.డి. ఓ. మైథిలి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ఈ... వ్యర్థాల సేకరణ వాటిని సురక్షిత పద్ధతులలో రీసైకిల్ చేయడం లాంటి థీమ్ ను ఎంచుకోవడం జరిగిందని, చెత్త నుండి సంపదను సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుందని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర 2047 సంకల్పం లో భాగంగా ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జరుపు కుంటున్నామని, ఈ స్వర్ణ రథం ద్వారా రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ అనేది ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మండల అభివృద్ధి అధికారి శ్రీ జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్‌లునాగ మల్లారెడ్డి, గంగిరెడ్డి , శ్రీమతి అంజలి, డిప్యూటీ ఎంపీడీవో ,వీజూ సుజాత కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బ ంది, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# రాగి ప్రయోగ క్షేత్రాన్ని సందర్శించిన విస్తరణ విభాగం డైరెక్టర్ డా. జి. శివనారాయణ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాగి ప్రయోగ క్షేత్రాన్ని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరెక్టర్ డా. జి. శివనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా టి. గంగిరెడ్డి పొలంలో ఏర్పాటు చేసిన రాగి చిరు సంచుల ప్రదర్శనను ఆయన పరిశీలించారు. ఈ ప్రదర్శనలో పి పి ఆర్ –1096 రకాన్ని వకుల రకంతో పోల్చుతూ, అలాగే పి పి ఆర్ –1216 రకాన్ని తిరుమల రకంతో పోల్చుతూ నిర్వహించిన ప్రయోగాలను సమీక్షించారు. వివిధ రకాల దిగుబడి సామర్థ్యం, వ్యాధి నిరోధకత మరియు వాతావరణ అనుకూలత అంశాలపై అధికారులు వివరాలు అందించారు. డా. శివనారాయణ రైతు లతో ప్రత్యక్షంగా మాట్లాడి, రాగి పంటలో మెరుగైన రకాల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించే మార్గాలపై అవగాహన కల్పించారు. కొత్త రకాల స్వీకరణ ద్వారా రైతులు ఆర్థికంగా లాభపడే అవకాశాలను వివరిం చారు.ఈకార్యక్రమంలోడాట్‌కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. కృష్ణ ప్రియా పాల్గొని కార్యక్రమాన్ని సమ న్వయం చేశారు. పలువురు రైతులు చురుకుగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# చెత్తను ఇవ్వండి.. సరుకులను తీసుకోండి

### పులివెందులలో 'స్వచ్ఛ రథం' ప్రారంభించిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛరథం"కార్యక్రమంపులివెందులలోని ఎం పీడీఓ కార్యాల యంలో ఘనంగా ప్రారంభమైంది. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి అధికారికంగా ప్రారం భించారు.ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని రూపొందించి ందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్, పాత పేపర్లు, గాజు వస్తువులు మరియు ఈ–వ్యర్థాలను ఇంటి వద్దకే వచ్చే స్వచ్ఛ రథానికి అందించాలని కోరారు. ఆ వ్యర్థాలను అక్కడికక్కడే తూకం వేసి, వాటి విలువకు సమానమైన నిత్యావసర సరుకులను ప్రజలకు అందజేయడం జరుగుతుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమం ప్రధానంగా మూడు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని లతా రెడ్డి పేర్కొన్నారు.వ్యర్థాలను సంపదగా మార్చడం: పనికిరాని వస్తువుల ద్వారా ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం.పరిశు భ్ర గ్రామాలే ధ్యేయం: ప్రతి గ్రామాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దడం.పర్యావరణ పరిరక్షణ: ప్లాస్టిక్ వంటి ప్రమాదకర వ్యర్థాలను సక్రమంగా సేకరించి పర్యావరణాన్ని కాపాడటం.ఈ కార్యక్ర మంలో పులివెందుల మండల వైస్ ఎంపీపీ, ఆర్.తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, పులివెందుల మండల టీడీపీ ఇంచార్జ్ మార్తల జగన్ మోహన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, చీణూ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్అధికారులుపాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజ యవంతంచేశారు."స్వచ్ఛతేఆరోగ్యకరమైన సమా జానికి పునాది. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగాఉంచుకుంటూ, ప్రభుత్వానికి సహకరించి స్వచ్ఛ గ్రామ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీలోని గురువారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జీరో లిట్టర్ ఫ్రీ గవర్నెన్స్ కార్యక్రమాన్ని పులివెందుల మునిసిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మునిసిపల్ కమిషనర్ ముని కుమార్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు, మునిసిపల్ , సచివాలయసిబ్బందికి మెప్మా సిబ్బందికి మహిళ కళాశాల విద్యార్థులకు శుభ్రత ప్రాముఖ్యత, చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ,ప్రజలు,విద్యార్థులు తమ ఇళ్లు, పాఠశాల మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోని పులివెందుల పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగాతీర్చిద్దేందుకుపాటుపడాలనిసూచించారు.ఈ సందర్భంగా అందరూ కలిసి "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, చంద్రమౌళి సచివాలయ, మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్ సాధించిన పేస్ కళశాల విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన అధ్యాపకులు



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణం లోని మోడమీది పల్లె బైపాస్ రోడ్డులో ఉన్న పేస్ ఐఐటి మరియు నీట్ అకాడమీ కళాశాలకు చెందిన గడ్డ. మహమ్మద్ సాహిల్, షేక్ ఇస్రా అమిన్ జెఇఇ మెయిన్స్ సాధిం చారు. ఈ సందర్భముగా కళశాలలో జెఇఇ మెయిన్స్ సాధించిన విద్యా ర్థులను అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భముగా డైరెక్టర్ డాక్టర్ షాకీర్ ఖురేషి మాట్లాడుతూ మా కళాశాలలో చదువుతున్న మహమ్మద్ సాహిల్, జెఇఇ మెయిన్స్ 99.14%, అలాగే షేక్ ఇస్రా అమీన్ 91.9%. శాతం సాధించారని తెలిపారు . కళాశాల ప్రారంభించిన సంవత్సరములోనే జెఇఇ మెయిన్స్ అత్యదిక మార్కులు సాధించడం పట్ల అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. అధ్యాపకులు కల్యాన్ మాట్లాడుతూ జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థులకృషి, పట్టుదల ఎంతో ఉందన్నారు, భవిష్యత్తులో మరిన్ని ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాట్లా డుతూ మా కళాశాల విద్యార్ధులు జెఇఇ మెయిన్స్ విజయం సాధించడం ఆనందదాయకంగాఉందన్నారు.అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# ఉచిత వైద్య సేవలు అద్భుతం

### కమాండెంట్ ఆనంద రెడ్డి

**సిద్ధవటం మేజర్ న్యూస్** : డెంటల్ వైద్యశాల ఏర్పాటుచేసి ఉచితంగా వైద్య సేవలు అందించడం పట్ల ఏపీఎస్పీ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఆనంద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు సిద్ధవటం మండలంలోని భాకరాపేట సమీపాన ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయం లోని శ్రీ కోదండరామ కళ్యాణ మండపం లో శనివారం కడప హరిప్రియ డెంటల్ హాస్పిటల్ వారిచే ఉచిత దంత వైద్యశాల ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కమాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా దంత వైద్యశాల ఏర్పాటు చేసి పోలీసులకు దంత చికిత్సలు చేసి మందులు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ప్రతి వ్యక్తి తప్ప నిసరిగా దంతపరీక్షలుచేయించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు దంత వైద్యుడు డాక్టర్, గణేష్ మాట్లాడుతూ హరిప్రియ డెంటల్ హాస్పిటల్లో ఎన్టీఆర్ వైద్య సేవా ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగు లకు, ఉచిత దంత వైద్యం, సదుపాయాలు కల్పించామని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెడ్ పి రాజశేఖర్, దంత వైద్యులు, విష్ణు ఆర్ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.



## ఉచితంగా బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు

డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో శనివారం దాదాపు 120 మంది విద్యార్థినులకు ఉచితంగా బ్లడ్ గ్రూప్ నిర్దారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ బ్లడ్ గ్రూప్ యొక్క రకాలు, వాటి ప్రాముఖ్యత, విద్యార్థుల ఆరోగ్య సమస్యలు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా వున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్ననారు. విద్యార్థులు బాగాచదివిపాఠశాలనుమండలంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ చెన్ను రాజ శేఖర్, టేకురుపేట సర్పంచ్ రమణారెడ్డి, వైసిపి పోరుమామిళ్ల పట్టణ అధ్యక్షులు తులసి సురేష్, ప్రిన్సిపాల్ నాగ మల్లీశ్వరి పాల్గొన్నారు.

## కలకడ రేషన్ షాప్ డీలర్లతో తహశీల్దార్ మహేశ్వరి బాయ్ సమావేశం



**కలకడ మేజర్‌న్యూస్ :** కలకడ మండల తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ షాప్ డీలర్లతో మండల తాసిల్దార్ మహేశ్వరి బాయ్, మరియు సివిల్ సప్లయర్స్ డిటి పజూరుల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెల్ల రేషన్‌కార్డుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సత్ప్రవర్తనతో మెలగాలని ,ప్రతి డీలర్ షాపు దగ్గర క్యూఆర్ కోడలు కచ్చితంగా ఉండాలని, ప్రతిషాప్‌దగ్గరస్టాక్‌బోర్డులుకూడాకచ్చితంగాఉండాలనిఅలాగే కార్డుదారులకు షాపులలో కచ్చితంగా మంచినీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. అలాగే 32 రేషన్ షాపులు ఉండగా 15 మంది హాజరు కావడంతో వారికి షోకస్ నోటీసులు ఇస్తామనితెలిపారు.కార్యక్రమంలోడీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ సోదరుని పరామర్శించిన మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులపట్టణంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కౌన్సిలర్ ఖాదర్ బాషా సోదరుడు లతీఫ్ ను మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతురు రసూల్ కౌన్సిలర్ నూరుల్లా, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## మిట్స్ సీఎస్ఈ విభాగంతో రూమాన్ టెక్నాలజీస్ అవగాహన ఒప్పందం

– ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం వారు బెంగళూరుకు చెందిన రూమాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూమాన్ టెక్నాలజీస్ డైరెక్టర్ రక్షిత్ శెట్టి మరియు సీనియర్ టెక్నికల్ మేనేజర్ వెంకట బి.రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్షిత్ శెట్టి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పుస్తక జ్ఞానం మాత్రమే సరిపోదని, పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని తెలిపారు. క్లౌడ్ కంప్యూటింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీ,డేటా సైన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా విద్యార్థులు తమ కెరీర్ అవకాశాలను విస్తరించుకోవచ్చునన్నారు. తమ సంస్థ కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి పథకాల ద్వారా పలు స్కిల్ డెవలప్‌మెంట్‌ప్రాజెక్టులనుఅమలు చేస్తోందని,ఆ ప్రాజెక్టుల అనుగుణంగావిద్యార్థులకుఉచితంగాశిక్షణ అందించి ఆధునిక సాంకేతిక రంగాల్లో వారి నైపుణ్యాలను పెంపొందిస్తామని తెలిపారు. కోర్సు పూర్తి చేసినఅర్హులైన విద్యార్థులకు ఉపాధి హామీ కల్పించే విధంగాప్లేస్‌మెంట్ సహాయాన్ని అందిస్తామని,విద్యపూర్తయ్యేసమయానికిఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా అభివృద్ధి చెందుతున్నసాంకేతికరంగాల్లో ఇండస్ట్రీ – అకాడమియా అనుసంధానాన్ని బలోపేతం చేయడం, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు,ఇంటర్న్‌షిప్‌లు,సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ప్లేస్‌మెంట్ సహాయాన్ని అందించడం లక్ష్యంగాఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ప్రిన్సిపాల్‌డాక్టర్‌పి.రామనాథన్, డీన్ – స్కూల్ అఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్‌ఎమ్.శ్రీదేవి, అసిస్టెంట్ డైరెక్టర్–ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్‌పి.ఎమ్‌బాలాజీ, కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.నిత్యవిద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రాజంపేటలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్;** ప్రతి ఒక్కరూ స్వచ్ఛ రాజంపేటలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాజంపేటలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించగా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం ఒక్కో నినాదంతో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి మొక్కల ద్వారానే లభిస్తుంది అన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తురగాలని,అందుకే ప్రతి ఒక్కరూ తమకు అందుబాటులో ఉన్నఖాళీ స్థలంలో ఒక మొక్కను నాటాలని చమర్తి తెలియజేశారు. అంతేకాకుండా పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజు ప్రతి ఒక్కరూ కొంత సమయంకేటాయించాలని,అది అలవాటుగా చేసుకోవాలని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. తద్వారా స్వచ్ఛ రాజంపేట రూపుదిద్దుకోగలదని చమర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వరుకు ర్యాలీ నిర్వహించి అనంతరం అక్కడే మనోహరంగా ఏర్పడి స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చెయించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ లక్ష్మీనారాయణ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ సీనియర్ నాయకులకు గుగ్గిళ్ల చంద్రమౌళి,క్లస్టర్ ఇన్చార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,డాక్టర్ నవీన్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవ రావు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్,తెలుగు యువత అధ్యక్షులు నూగల రమేష్ వార్డ్ ఇంచార్జ్లు అంజిబాబు,చెంగయ్య,రాము యాదవ్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదును జయప్రదం చేయండి

– ఆ పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదును జయప్రదం చేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు పిలుపునిచ్చారు. శనివారం జనసేన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ మనం ఒక కొత్త అధ్యయనానికి శ్రీకారం చుడుతున్నామని,మార్పు అనేది ఒక మాటతో ఆగిపోకూడదని,అది ఒక సంతకంతో,ఒక సభ్యత్వంతో మొదలవ్వాలన్నారు. మన ఆశయాలకు ప్రాణం పోసేందుకు,ఉప ముఖ్యమంత్రి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి గడపకూ తీసుకెళ్లేందుకు ఈ నెల 26వ తేదీన మనం ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. జనసేన కేవలం ఒక పార్టీ కాదని,అది ఒక సిద్ధాంతమని,ఆ సిద్ధాంతాన్ని మోసే ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమిగా మారాలన్నారు. ప్రజల పక్షాన నిలబడే ప్రతి ఒక్కరికీ ఈ సభ్యత్వం ఒక గుర్తింపు అన్నారు. పారదర్శకమైన రాజకీయాల కోసం సామాన్యుడిని భాగస్వామిని చేయడమే ఉద్యమి లక్ష్యమన్నారు. నాయకత్వం అంటే కేవలం పదవులు కాదు బాధ్యత అని,ఆ బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలని ప్రతి ఒక్క జనసైనికులు,ప్రతి వీర మహిళలు ,ప్రతి కార్యకర్తలు నేను కోరుతున్నానన్నారు. మీరు చేసే ఈ సభ్యత్వ నమోదు జనసేన జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 26వ తేదీన ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని,గ్రామ గ్రామాన,వార్డు,వార్డున ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించి దిగ్విజయం చేయాలని కోరుతున్నానన్నారు. మన సంకల్పం గొప్పది,మన గమ్యం స్పష్టమైనదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లీలాకర్,పురంధర, సురేంద్ర, క్రాంతి, గుంగులప్ప, శ్రీనివాసులు, ద్వారకానాథ్ రెడ్డి,రమేష్,విజయ్ కట్ట,దిలీప్,పసుపులేటి వినోద్ కుమార్,యాసిన్,రెడ్డి నవదీప్, సాయి,కృష్ణ, మాధవరావు,నరేంద్రనాయుడు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సీపీ జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా మన్నాజీ అబ్దుల్ రబ్

కృతజ్ఞతలు తెలిపిన మన్నాజీ అబ్దుల్ రబ్



**చెన్నూరు మేజర్ న్యూస్ :** చెన్నూరు టౌన్‌కు చెందిన వైయస్ఆర్‌సీపీ మైనారిటీ సీనియర్ నాయకుడు మన్నాజీ అబ్దుల్ రబ్ ను వైఎస్అర్ కడప జిల్లా వైయస్ఆర్‌సీపీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా పార్టీ అధిష్టానం నియమించినట్లు ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్ ఆర్‌సీపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనను గుర్తించి వైయస్ఆర్‌సీపీ జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైయస్ ఆర్‌సీపీలో తనకు జిల్లా స్థాయి పదవిని కల్పించిన పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి,జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి,కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ నరేన్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి, మైనారిటీలఅభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన చెన్నూరు మండల వైయస్ ఆర్‌సీపీ పార్టీ నాయకులు,మైనారిటీ నాయకులు, కార్యకర్తలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# 12వ పిఆర్సి అమలుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడుద సంగమేశ్వర రెడ్డి
- 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- సిపిఎస్ రద్దు, మెరుగైన పెన్షన్ విధానం హామీని గాలికి వదిలేశారని మండిపాటు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** 12వ పిఆర్సి అమలుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉద్యమ శంఖారావ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ వేతన సవరణకై ఇప్పటికే 32 నెలలుగా ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపే ఉద్యోగుల సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఎస్ రద్దు చేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతామన్న హామీ గాలికి వదిలేశారని మండిపడ్డారు. రూ.34 వేల కోట్లు బకాయిలు ఉద్యోగులకు బాకీ ఉన్నారని, ఈ ఏడాది బడ్జెట్ లో లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శన మన్నారు. ఇకపై ఉపేక్షించేది లేదని ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయుడికీ జరుగుతున్న నష్టాన్ని వివరించి చైతన్యపరిచి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, 12వ వేతన సవరణ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆర్థికపరమైన హామీల అమలు సాధనకై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్నారెడ్డి, ప్రతాపరెడ్డి, గోవిందు, భాస్కర్ రెడ్డి, లక్ష్మినరసింహ, శ్రీనివాసరెడ్డి, జనార్ధన్ రెడ్డి, బాషా, అమీర్, రాజశేఖర్ రెడ్డి, సుధాకర్, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు మండలం ముడుపు వేమలలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన



**పీలేరు మేజర్‌న్యూస్:** పీలేరు మండలం ముడుపులవేముల గ్రామంలోనీ ఏపీసీఎన్ఫ్ రైతుల పొలాలలోని మట్టి నమూనాను తీసి పద్ధతులను అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి జి శివ నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో పోషకాల సమతుల్యతను పాటించడానికి మట్టి నమూనాలను ఏపీ సీ ఎన్ అఫ్ సిబ్బంది ద్వారా తీసి ల్యాబ్ లకు పరీక్ష కొరకు పంపించాలని తెలిపారు. రైతులు విశిష్ట సంఖ్య నమోదు ఫిబ్రవరి 28వ తేదీల్లోగా రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా నమూనా నమోదు చేసుకోవాలని ఈ పంట ల్యాన్డ్ పార్సీల్ నమోదు ఫిబ్రవరి 25 లోగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఊబ్రైజేషన్ ద్వారా రైతులు డ్రోన్ సర్వీస్సు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వైవి రమణారావు, మండల వ్యవసాయ అధికారి ఓ రమాదేవి, ఎంపీఈఓ జ్యోతి, ఏపీసిఎన్ఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయడమే లక్ష్యం



– జిల్లా గవర్నర్ లయన్ అస్వత్ నారాయణ స్వామి స్పష్టం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలో హార్సి లీహిల్స్ లయన్స్ క్లబ్‌ను జిల్లా గవర్నర్ లయన్ అస్వత్‌నారాయణ స్వామి శనివారం అధికారికంగా సందర్శించారు.ఈ కార్యక్రమం జోన్ చైర్‌పర్సన్ లయన్ కొగర మోహన్ రెడ్డి నివాసంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జోన్ చైర్‌పర్సన్ లయన్ కొగర మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకు క్లబ్ తరఫున డయాబెటిక్ స్క్రీనింగ్,హంగర్ రిలీఫ్,ఐ క్యాంపులు, వృక్షారోపణ కార్యక్రమాలు,విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మెగా హెల్త్ క్యాంప్‌ల ద్వారా మొత్తం రూ.1.80 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఇకముందు కూడా సేవలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా గవర్నర్ లయన్ అస్వత్ నారాయణ స్వామి మాట్లాడుతూ లయన్స్ సేవాతత్వాన్ని మరింత విస్తరించి గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం,విద్య మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్రతి సభ్యుడు సమాజానికి ఆదర్శంగా నిలవాలని,ఐక్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ లయన్ తిల్లివనం,రీజియన్ చైర్‌పర్సన్ లయన్ ఎ.వి భాస్కర్,క్లబ్ అధ్యక్షుడు లయన్ పీఎం తనయ శేఖర్ రెడ్డి,లయన్ పీఎం రాజశేఖర్ రెడ్డి,లయన్ జే.యశ్వంత్,లయన్ రామచంద్రా రెడ్డి,లయన్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సభ్యులంతా సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి ఉయ్ సర్వ్ అనే లయన్స్ మోటోను కార్యరూపంలో నిలబెట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# పరిశుభ్రతే ప్రగతికి సోపానం

ఎంపిడిఓ రామచంద్రారెడ్డి

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్** : మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపీడీవో రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.శనివారం బ్రహ్మంగారిమఠం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రకార్యక్రమం ఎంపీడీవోరామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రారెడ్డి జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్, శానిటేషన్, వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం తదితర వాటి పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ ,ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది.పై కార్యక్రమాల్లో మండల పరిషత్ పరిపాలన అధికారినరసయ్య,ఆర్డబ్ల్యూఎస్ఏఈవెంకటేష్,వెలుగు ఏపీఎం సుబ్బరాయుడు, ఉపాధి ఏపీవో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్ ,సచివాలయ, హౌసింగ్ ఉద్యోగులు, సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.



# మదనపల్లెలో మినీస్టేడియం నిర్మాణం కోసం పరిశీలన

– ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం ఐదు కోట్ల రూపాయలు నిధులతో పనులను చేపట్టడానికి అధికారులు చర్యలు చేపట్టారు.ఈ నేపథ్యంలో శనివారం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బెంగళూరు రోడ్డులోని బిటి కళాశాల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు.బిటి కళాశాల మైదానంలో ఉదయం మహిళలు,ప్రజలు వాకింగ్ చేసేందుకు,ఫుట్ పాత్ నిర్మాణం పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఉండే విధంగా మదనపల్లెలోనూ ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఇక్కడ సమగ్ర నిర్వహణ, అభివృద్ధి, భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకుని పనులు జరుగుతాయన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లె జిల్లా కేంద్రం ప్రకటించిన అనంతరం మినీ స్టేడియం నిర్మాణం కోసం ఐదు కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారన్నారు. వీలైనంత త్వరలోస్థలాలపరిశీలన పూర్తి చేసి, పనులను ప్రారంభించి ఏడాదిలోపు మినీ స్టేడియం పూర్తిచేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ అధికారి చంద్రశేఖర్,తెలుగుదేశం నేతలు జెవి రమణ, పోతబోలు సుధాకర్,శ్రీనివాసులు,ఎమ్మార్పీఎస్ వాసు, మల్లికార్జున నాయుడు,బోనాసి జాన్ బాబు,రవి నాయక్,కొప్పల హరినాథ్, యర్రబల్లి వెంకట రమణారెడ్డి,రెడ్డి రాయల్, నయాజ్ పాల్గొన్నారు.

# పుష్పగిరిలో అరుదైన తాండవ కుడ్యశిల్పాలు వెలుగులోకి

- ఒకే ఇతివృత్తంలో భిన్న భంగిమల పార్వతీ పరమేశ్వరులు
- నంది ద్విరూప దర్శనం శిల్పకళకు నిదర్శనం



**వల్లూరు మేజర్ న్యూస్** : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వల్లూరు మండల పరిధిలో పుష్పగిరి పంచనదీ క్షేత్రంలోని ప్రాచీన దేవాలయాల గోడలపై చెక్కబడిన అరుదైన కుడ్యశిల్పాలు శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయి, ఒకే ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని పార్వతీ పరమేశ్వరుల భిన్న భంగిమలను అద్భుతంగా ఆవిష్కరించిన ఈ శిల్పాలు విశేష ప్రాధాన్యత సంతరించుకున్నాయని చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు, పుష్పగిరిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం గోడపై ఉన్న శిల్పం శివుని ఊర్ధ్వ తాండవ భంగిమను ప్రతిబింబిస్తోందని, తలను తాకేలా ఎడమ కాలును పైకెత్తి ఎడమ చేతితో పట్టుకున్న తీరు శిల్పుల ప్రతిభను చాటుతోంది, కుడికాలితో అపస్మార పురుషుడిని తొక్కిన రూపం అజ్ఞానంపై జ్ఞాన విజయం సంకేతంగా నిలుస్తోందన్నారు, శిల్పంలో విరజటలు ప్రభావళి యజ్ఞోపవీతం కేయూరాలు లోలాకులు మేఖలలు సున్నితంగా చెక్కబడ్డాయి, చేతుల్లో అభయ హస్తం గజ హస్తం త్రిశూలం డమరుకం పాశం ఖడ్గం ప్రతిష్ఠించబడ్డాయని, ఈ శిల్పంలో నంది రెండు రూపాలలో దర్శనమివ్వడం విశేషం, ఎడమవైపు వృషభంగా ఉండగా కుడివైపు నందికేశ్వరుడు మృదంగ వాద్యాన్ని వాయిస్తున్నట్లు కనిపిస్తాడు, పార్వతీదేవి వృషభంపై కూర్చున్న రూపం ఆమె శివునికి ఇచ్చే గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు, ఈ శిల్పం పోటీ భక్తి సంగీత నృత్య సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తోందన్నారు, అలాగే శ్రీవైద్యనాథ స్వామి ఆలయం ప్రాంగణ గోడపై ఉన్న చతుర తాండవ శిల్పంలో శివుడు చతుర భంగిమలో నిలబడి ఉన్నాడు, కాళ్ల మధ్య ఏర్పడిన ఖాళీ చతురస్రాకారంలో ఉండటం ఈ భంగిమ ప్రత్యేకత, శివుని ఎడమ వైపునందిపై నిలబడిఉన్నపార్వతీదేవి కుడివైపు నందికేశ్వరుడుదర్శనమిస్తారు, తలపై విరజటలు గంగాదేవి రూపం మెడలో హారాలు కేయూరాలు మేఖలలు సున్నితంగా చెక్కబడ్డయని, చేతుల్లో త్రిశూలం పాశం ఖడ్గం సర్పం అగ్ని



డమరుకం రూపాలు ప్రతి ష్ఠించబడ్డాయన్నారు, ఈ శిల్పం సాహచర్యం ఆనందాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొ న్నారు, ఒకే ఇతివృత్తాన్ని రెండు భిన్న భావాలతో ఆవిష్క రించిన ఈకుడ్యశిల్పాలు పుష్పగిరి క్షేత్ర మహిమను మరింత వెలుగులోనికి తీసుకొస్తున్నాయి,కళాచరిత్ర పరం గా ఇవి రాష్ట్ర వారసత్వ సంపదగాగుర్తింపు పొందాల్సిన విలు వైన శిల్పాలుగానిలుస్తాయనిస్థానికులు అభిప్రాయపడుతున్నారు

# అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు నిర్వహణ



**రాజంపేట, మేజర్‌న్యూస్;** స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో శనివారం స్పార్క్ ఆర్‌ఎక్స్- ఇగ్నిటింగ్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్ త్రు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణలత తెలిపారు. ఈ జాతీయ సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ టీవీ నారాయణ మాజీ ఐపీఎ అధ్యక్షులు మరియు డైరెక్టర్ వికాస్ ఫార్మసీ కళాశాల రాజమండ్రి వారు ప్రసంగిస్తూ ప్రస్తుత రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఔషధ తయారీ కనుకొనుటలో మరియు అభివృద్ధి సంబంధించిన విషయాలు విద్యార్థి దశ నుండే ఫార్మసీ విద్యను అభ్యసించే వారందరికీ కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన పొందాలని కోరారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయం వారు పాల్గొన్న వారందరినీ అభినందిస్తూ సుమారు 200 పత్ర ప్రదర్శనలో ప్రదర్శించే ఆధునిక అంశాలపై అందరూ అభ్యసించి వారు తమ బీఫామ్ మరియు ఫామిలీ ప్రాజెక్ట్స్ లో వారి యొక్క ప్రాక్టికల్స్ లో పాటించాలని కోరారు. డాక్టర్ జనార్ధన్‌శ్రీధర శాస్త్రవేత్త డాక్టర్ రెడ్డిస్ లాబరేటరీస్ హైదరాబాద్ వారు పరిశోధన పై ఆధునికత జ్ఞానాన్ని మరియు ఒక ఔషధాన్ని పలు విధాల ఉపయోగించే మార్గాన్ని సదస్సులోనే పూర్తిగా నేర్చుకోవచ్చని అంతేకాకుండా పరిశ్రమలో ఉప యోగించేపరికరాలను కూడా ఆధునిక పద్ధతులను కూడా నేర్చుకోవచ్చని తెలిపారు. సాయిబాబా రెడ్డి వైస్ చాన్సులర్ అన్నమాచార్య విశ్వవిద్యాలయం సదస్సులో ఎన్నో ఔషధ మొక్కల్లో నుంచి వెలికి తీసే ఔషధాలపై వాటి యొక్క ప్రయోగాలపై అదే విధంగా జంతువుల నుంచి పొంది ఔషధమూ లికలపై పరిశ్రమలో ఉత్పత్తి ద్వారా ఔషధాలపై ప్రతిరోజు నూతన ఔషధాలు వాటి యొక్క సత్ఫలితాలుదిష్ఫలితాలు అందరూ తెలుసు కోవాలని కోరారు. ఈ జాతీయ సదస్సులో వక్తగా పాల్గొన్న డాక్టర్ ఒలీవర్ జోయల్ గొన సీనియర్ శాస్త్రవేత్త వారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఫార్మసిస్టులు రోగి చికిత్సలో ఎలా పాత్ర పోషిం చగలరు అని వివరించగా, డాక్టర్ ఎస్ జనార్ధన్ నూతన ఔషధ పరిశోధన మరియు నిర్ధారణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క పాత్ర అనే





అంశంపై వివరించగా మరియు డాక్టర్ గోపీనాథ్ ప్రొఫెసర్ విశ్వకర్మ విశ్వవిద్యాలయం పూణే ప్రసంగిస్తూ శాస్త్రవేత్తలు ఔషధాలు కనుగొనుటలో పర్యావరణ అభివృద్ధి అనే అంశంపై వివ రించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. స్వర్ణలత గ ఈ సదస్సుకు సుమారు 700 మంది దరఖాస్తు చేసుకోగా 200 మంది పాత్ర ప్రదర్శనతో మరియు వీడియోస్‌తో పాల్గొన్న వారందరికీ గొప్ప జ్ఞానాన్ని వారు తదుపరి విద్యలో అల వర్చు కోవాల్సిన కళా నైపుణ్యాన్ని పెంపొందిం చుకోవటానికి ఉపయోగ పడ్డాయని పలు ఫార్మసీ కళాశాల నుంచి విచ్చేసిన వారికి మరియు బయట రాష్ట్రాల నుంచి విచ్చేసిన వారికి తమ అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం దీప డాక్టర్ వాసవి దేవి గారు మిస్టర్ వై ప్రదీప్ కుమార్ మొదలగు ఫార్మసీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. పత్ర ప్రదర్శనలో మొదలగు విభాగాల్లో చక్కటి ప్రదర్శన అందించినందుకు బహుమతులు అందజేశారు. కళాశాల యాజ మాన్యం కార్యదర్శి డాక్టర్ సి గంగిరెడ్డి, వైస్ చైర్మన్ సి ఎల్లారెడ్డి మరియు డాక్టర్ సి రామచంద్ర రెడ్డి పై జాతీయ సదస్సు సఫలీకృతమైనందుకు ఫార్మసీ కళాశాల వారందరిని అభినందించారు.

# విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యం




**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్;** విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దాలన్న ఆశయంతో నే రాజు విద్యా సంస్థలను స్థాపించినట్లు రాజు విద్యా సంస్థల కరస్పాండెంట్ చమ్మర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు. రాజంపేట మండలం వెంకటపల్లె రోడ్డు నూతనంగా ప్రారంభించిన రాజు హై స్కూల్ సెకండ్ బ్రాంచ్ తొలి వార్షికోత్సవ వేడుక శని వారం ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగింది. ఈ వార్షికోత్సవ వేడుకకు చమ్మర్తి జగన్ మోహన్ రాజుతో పాటు ప్రముఖ సైకాలజిస్ట్ ఓ.వెంకటేశ్వర్ రెడ్డి,రాజంపేటఎంఈఓ -1 కొండూరు రఘునాథ్ రాజు, ఎంఈఓ -2 సుబ్బరాయుడు, రూరల్ సీఐ లింగప్ప, మన్నూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు, రాజంపేట అగ్నిమాపక శాఖ అధికారి రాధాకృష్ణ, ఆర్ టిఓ వినోద్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగాచమ్మర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని తెలిపారు. తమ విద్యా సంస్థల కు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని మేధస్సును గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో బోధనలు చేస్తారని అందువల్ల రాజు విద్యా సంస్థ ల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంక్ లు, ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఇదే తమ విజయ రహస్యమని జగన్ మోహన్ రాజు చెప్పుకొచ్చారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ రాజు విద్యా సంస్థ ల్లో చదివినవిద్యార్థులుఐఏఎస్,ఐపిఎస్ లు అయ్యారని, దీనికి కారణం ప్రాథమిక పాఠశాల స్థాయిలో రాజు విద్యాసంస్థల ఉపాధ్యాయులు విద్యార్థుల కు విలువలతో కూడిన విద్యను అందించి, వారిని చిన్న వయస్సులోనే మేధావులుగా తీర్చిదిద్దటమే కారణమన్నారు. ప్రతి విద్యార్థి కూడా ఐఏఎస్, ఐపిఎస్ కావలన్న లక్ష్యాన్ని పెట్టుకొని లక్ష్య సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. రాజు హై స్కూల్ సెకండ్ బ్రాంచ్ వార్షికోత్సవ వేడుకను పురస్కరించుకొని డాన్స్ మాస్టర్ శివ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలువిశేషంగాఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో రాజు విద్యా సంస్థల సెంట్రల్ సిఈఓలు రాధా,అనిత,రాజంపేటరాజువిద్యా సంస్థల సీఈఓ గుంటిమడుగురఘురామరాజు,ఫస్ట్‌బ్రాంచ్ హెచ్ ఎం వి.మోహన్ రెడ్డి, సెకండ్ బ్రాంచ్ హెచ్‌ఎం గోళ్లబాలగంగాధర్, ఏఓ మల్లారెడ్డి, లోయర్ సెక్షన్ అగ్రిగ్రేటర్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి 70 వ పుట్టినరోజు వేడుకలను పోరుమామిళ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ పట్ల తపన, నియోజకవర్గ అభివృద్ధిపైముందుచూపు, పార్టీ బలోపేతానికి చేసిన కృషిని స్మరించుకుంటూ ఆయనకుదీర్ఘాయుష్షు,ఆరోగ్యం,మరిన్నివిజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలుకార్యాలయంలో ఉత్సాహంగా,ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.

# ఘనంగా అంతర్జాతీయ భాషా దినోత్సవం

- ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర




**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని విధ్యార్థుల మధ్య ఘనంగానిర్వహించినట్లుస్థానికప్రభుత్వడిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర వెల్లడించారు. అమ్మ ఒడిలో నేర్చుకోనే భాష మాతృభాష.. అందుకే మాతృ భాషను అమ్మతో పోలుస్తారన్నారు. అనంతరం వివిధ శాఖల అధ్యాపకులు మాతృభాష తెలుగుభాష పై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మాతృభాషలో చదవడం, విద్యా బోధన వల్ల మానసిక వికాసం, సృజనాత్మకత పెరుగుతాయని, ఎన్నో పరిశోధనల్లో రుజువు అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.నాగలక్ష్మిదేవి, డా.బాలగొండ గంగాధర్, మాధవరావు, షఫివుద్దీన్, కిరణ్మయి, డా.మల్లేశ్వరమ్మ, అరవింద్ పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీషీటర్లను శనివారం నాడు స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ చల్లని దొర, ఎస్సై తులసి నాగప్రసాద్. ఈ సందర్భంగా రౌడీషీటర్లతో వారు మాట్లాడుతూ, సమాజంలో సభ్యత, సంస్కారవంతంగా నడు చు కోవాలని, ఎటువంటి విద్రోహ చర్యలకు పాల్పడవద్దని, మీవి కాని పను లలో, అనవసర విషయాలలో తల దూర్చటం , మీపై ఉన్న కేసులను మళ్లీ పునః పరిశీలించాల్సిన పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలికారు.



# పరిశుభ్రత వల్లే కోటి జీవరాశులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది

- బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్
- లంక మల్ల క్షేత్రాన్ని ఆర్డిఓ ఆధ్వర్యంలో శుభ్రపరిచిన ఇతర ప్రభుత్వఅధికారులు




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మన చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలు పరిశుభ్రతగా ఉండుట వల్లే కోటి జీవరాశు లకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది అనిబద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. మహా పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీలంక మల్లేశ్వర క్షేత్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్డిఓ చంద్రమోహన్ పిలుపుమేరకు సహచర ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయముతో క్షేత్రంలోని పరిసర ప్రాంతాలలోని చెత్తను తొలగించేందుకు శ్రీకారం చుట్టా మన్నారు. వివరాల్లోకి వెళితే గత కొద్ది రోజుల కిందట మహాశివరాత్రి సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ పరిధిలో వెలసియున్న శ్రీలంక మల్లేశ్వర క్షేత్రంలో ని శివయ్యను దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శిం చుకునేందుకు వచ్చిన భక్తులు శివయ్య దర్శనార్థం ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారాలను పడివేయడంతో పుణ్యక్షేత్ర పరిసర ప్రాంతాలలో నిండి ఉండడంతో బద్వేల్ డివిజనల్ అధికారి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా



లంకమల్ల పుణ్యక్షేత్రాన్ని ఎంచుకొని తన సిబ్బందితోపాటు మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులతో సమావేశమై లంక మల్ల పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాలన్నీ శుభ్రపరచాలని దృఢ సంకల్పంతో సంబంధిత అధికారుల స్ఫూర్తితోబద్వేల్ మండలంలో ఉన్నటువంటి లంకమల్లేశ్వర స్వామి దేవస్థానం పరిసరాలను రెవెన్యూ డివిజనల్ అధికారి, బద్వే ఏ.చంద్రమోహన్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు మరియు లంకమల దేవస్థానం కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులతో కలిసి వాహనాల ద్వారా ఆలయ ప్రాంగణం కోనేరు చుట్టుపక్కల కొండ రాళ్ళల్లో ఇరుకున్న చెత్తాచెదారాలను అధికారుల సమిష్టి కృషితో శ్రమించిశుభ్రపరచడం జరిగిందిఅని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులు సమిష్టి కృషితోనే ఇంతటి బహత్ర



కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగ ంగా పుణ్యక్షేత్రంలో చెత్త మలినాలను తొలగించేందుకు సహాయపడిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండల రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ రాజు మండల అభివృద్ధి అధికారి మల్లేశ్వరి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రెవెన్యూ సిబ్బంది ఇతర ప్రభుత్వ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి జనసైనికుడు తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలి

– మదనపల్లి జనసేన ఇంచార్జ్ గంగారపు రామదాస్ చౌదరి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాయలసీమ కో – కన్వీనర్ మరియు మదనపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం గురించి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీరమహిళలతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని సభ్యత్వ నమోదు మూడు మూడు విభాగాలుగా ఏర్పాటు చేశారని అవి ఉద్యమి,సాధక్,ప్రదాతలుగా ఏర్పాటు చేయడం జరిగింది.సాదక్ అనే వ్యక్తి సభ్యత్వ నమోదు చేయు వ్యక్తిగా పిలవబడతారు. ఉద్యమి ఎవరైతే జనసేన పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలు నచ్చి సభ్యత్వం తీసుకుంటారో వారిని ఉద్యమిగా పిలవబడతారని,ప్రదాత అనే వ్యక్తి పార్టీకి వెన్నుముకగా కార్యకర్తలకు అండగా ఉంటూ జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే వ్యక్తిగా ఉంటారన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేసి జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలియచేశారు.అనంతరం మదనపల్లి ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం మాట్లాడుతూ ఈ సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,సభ్యత్వ నమోదు రూ.400 పార్టీ నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,మదనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు రోణోరు బాబు,టౌన్ ప్రెసిడెంట్జగదీష్‌బాబు,జిల్లాజాయింట్ సెక్రెటరీలో సనా వుల్ల,గజ్జల రెడ్డప్ప,ఐటీ కో–ఆర్డినేటర్ రాజేష్ కుమార్,ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మీనారాయణ,ఏఎంసి డైరెక్టర్ గడ్డం లక్ష్మీపతి,బిసి నాయకులు బండి మనోహర్,బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మల్లికా,టౌన్ సెక్రటరీలు నాగవేణి, పద్మావతి,జనార్ధన్,లీలావతి,హాసిని,గోపాలకృష్ణ,కిరణ్ కుమార్ రెడ్డి,టౌన్ ఉపాధ్యక్షులు నగేష్, చంద్రశేఖర్,మేకల చెరువు అర్జున,రూరల్ ఉపాధ్యక్షులుసువరపుచంద్రశేఖర్,రామసముద్రం ఉపాధ్యక్షులుచాకలివిశ్వనాథ్,అఫ్రోజ్ ఖాన్, గంగులప్ప, ఆదినారాయణ, మల్లికార్జున, కృష్ణమూర్తి,కిషోర్ కుమార్ రెడ్డి,నవాజ్,కిరణ్ కుమార్ మరియు మదనపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసిన ఎస్.ఏ కరీముల్లా

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :**

రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని వైఎస్ఆర్సిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా మర్యాదపూర్వకంగా కలిశారు.సదుం మండలం,యర్రాతివారిపల్లెలో వైకాపా సంస్థాగత కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియపై ఎంపీ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మదనపల్లె నుండి ఎస్.ఏ కరీముల్లా హాజరై ఎంపీకి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధమాన రాజకీయాలలో మిథున్ రెడ్డి చురుకైన యువ



నాయకుడని పేర్కొన్నారు.లోక్ సభలో రాష్ట్ర సమస్యలపై తన గళాన్ని వినిపించడమే కాకుండా, రాజంపేట పార్లమెంట్ అభివృద్ధిపై అహర్నిశలు శ్రమిస్తున్నారనికొనియాడారు.వైకాపా బలోపేతానికి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి చేదోడు,వాదోడుగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆయన సలహాలు రాజకీయంగా తనకు ఎంతో దోహదపడతాయన్నారు.ప్రజల సంక్షేమం,వైసిపి నాయకులు, కార్యకర్తలు శ్రేయస్సు కోసం పెద్దిరెడ్డి కుటుంబం నిరంతరంకృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అభిమాననాయకుడు ఎంపీమిథున్‌రెడ్డిని కలుసుకోవడంతనకుఎప్పుడూప్రత్యేకమేనని వెల్లడించారు.

# వైవియు అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో ఉన్నత విద్యకు నిలయమైన యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్రం అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం వైవియు లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవియు నిర్మాణ దశలో ఆగిపోయిన ప్రధాన పరిపాలన భవనం, బిజినెస్ మానేజ్మెంట్ బిల్డింగ్, హాస్పిటల్, వర్సిటీ ప్రహరీ గోడలకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిదంగా వైవియు లో విసి, రిజిస్ట్రార్ బంగ్లాలు, అధ్యాపక, అధ్యాపకేతారా సిబ్బంది నివాస సముదయాలు, పాఠశాల, ఆడిటోరియం ఇవన్నీ వర్సిటీ డిపిఆర్ వున్నవే, వాటి ని పూర్తి చేసేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. అదేవిదంగా వైవియు లో ఇంజనీరింగ్, ఫార్మసీ, బిఎడ్, లా కోర్సులను ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీ లల్లో.

- నిర్మాణ దశలో ఆగిపోయిన భవనాలను వెంటనే పూర్తి చేయాలి
- ఉమ్మడి పీజీ సెట్‌ను రద్దు చేసి వర్సిటీలల్లో అడ్మిషన్స్‌ను పెంచాలి
- ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిఎం ఓబులేసు డిమాండ్

అడ్మిషన్స్ పెరగాలంటే ఉమ్మడి సెట్ ను రద్దు చేయాలాని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జస్వంత్, బాబు, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు

# పీఆర్సి సాధనకై ఉద్యమాలకు సిద్ధంగా ఉండండి

– ఎస్టీయూఏపీ రాష్ట్ర కమిటీ కన్వీనర్ రామచంద్రారెడ్డి పిలుపు – 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**బద్వేలు మేజర్‌న్యూస్ :** 12వ పీఆర్సి సాధన కోసం ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఎస్టీయూఏపీరాష్ట్ర కమిటీ కన్వీనర్ చింతంరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కన్వీనర్ చింతంరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్యమ శంఖారావకరపత్రాన్ని ఆవిష్కరిం. చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 12వ వేతన సవరణ అమలుకు ఇప్పటికే 32 నెలలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరీక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థంగా నడిపిస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.సిపిఎస్ రద్దు చేసి మెరుగైన పెన్షన్ విధానం ప్రవేశపెడతామని



ఇచ్చిన హామీని ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఉద్యోగులకు సుమారు రూ.34 వేల కోట్ల మేర బకాయిలు ఉన్నప్పటికీ, ఈ ఏడాది బడ్జెట్‌లో వాటి ప్రస్తావన లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక భద్రతను నిర్ధారించకపోతే ఇకపై ఉద్యమాలతోనే తేల్చుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడికి జరుగుతున్న నష్టాన్ని వివరించి వారిలో చైతన్యం కల్పించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. 12వ పీఆర్సి సాధన వరకూ పోరాటం కొనసాగుతుం దని ధీమా వ్యక్తం చేశారు.ఈనెల 25న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక హామీల అమలు, సిపిఎస్ రద్దు, మెరుగైన పెన్షన్ విధానంఅమలువంటి డిమాండ్ల సాధనకై సమష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. వెంకటసుబ్బయ్య, యస్.వి. సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు బి.యన్. శివరాజు, ఇ. జకరయ్య, ఎం. రామసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు జి. భారతి తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడానికే శిక్షణా తరగతులు

– బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాలి పుష్పలత వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :**పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ – 2026 శనివారం మదనపల్లెలోని శ్రీ కృష్ణ కళ్యాణ మండపం నందు బీజేపీ శిక్షణ తరగతులను జిల్లాలోని అన్నిమండలలో నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాలి పుష్పలత పిలుపునిచ్చారు.పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయిన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,రానున్న ఎన్నికల్లో ఏవిధంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలో ప్రణాళికలు అమలు చేయాలన్నారు.జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,నరేంద్ర కుమార్ రెడ్డి,బండి ఆనంద్,కిరణ్,ఆకుల కృష్ణమూర్తి, పురుషోత్తం,రాందాస్,మోహన్,బాలజ్యోతి, గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

# కొత్తపురమ్మ తల్లికి దాత భాస్కర్ రెడ్డి విరాళం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలంలోని దుద్యాల గ్రామంలో వెలసిన కొత్తపురమ్మ తల్లికి శనివారం దాత బెల్లం భాస్కర్ రెడ్డి100116 రూపాయలు నగదు రూపంలో విరాళంగా అందజేశారు. దుద్యాల గ్రామం, పోట్టిరెడ్డిగారిపల్లె (గుట్టమీదపల్లి)కి చెందిన బెల్లం భాస్కర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసిఅమ్మవారినిదర్శించుకొని విరాళం అందజేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణంలో భాగంగా తమ వంతు సహాయ సహకారాలు అందించినట్లుదాతతెలిపారు.ఆలయనిర్వాహకులు దాత కుటుంబాన్ని శాలువ కప్పిపూలమాలతోసత్కరించారు.వారికి వారికుటుంబ సభ్యులకు కొత్త పురమ్మ తల్లి చల్లని దీవెనలు అందించాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికిదాతలసహకారంమరువలేనిదని మరింతమంది భక్తులు ముందుకు వచ్చిఆలయనిర్మాణంలో భాగస్వాములఅవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# మండల స్థాయి ఇంగ్లీష్ క్విజ్ పోటీలలో ప్రతిభ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మండల స్థాయి క్విజ్ పోటీలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. క్విజ్ పోటీలను క్విజ్ మాస్టర్ విజయ్ సారథి రెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు విజయ భాస్కర్,దేవ ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ పోటీలు ఘనంగా నిర్వహించారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరుణ్ కుమార్ గౌడ్, మౌనిక, ఉమర్ ల జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా ద్వితీయ స్థానాన్ని అడవి కమ్మ పల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు అనూష, లావణ్య, హర్షిత్ నాయక్ ల జట్టు నిలిచింది.తృతీయ స్థానాన్ని దేవపట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు హేమంత్ రెడ్డి, హార్దిక్ రెడ్డి, మిధున పూజ శ్రీ ల జట్టు కైవసం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యా యులు రామకృష్ణ మాట్లాడుతూ ఈ క్విజ్ పోటీలు విద్యార్థులకు ఎంతో ఉప యోగ పడతాయన్నారు. క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయచ్చన్నారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపి, విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోధన మరియు బోధ నేతర సిబ్బంది మండ లంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

**– మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు – స్వర్ణాంధ్ర..స్వచ్ఛత హీ కార్యక్రమ**

**– స్వచ్ఛ రథం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో తడి చెత్త..పొడి చెత్త వ్యర్థాలను సేకరణ**

**– ప్రజలు సద్వినియోగం చేసుకొని..పరిసరాల పరిశుభ్రతకు సహకారం అందివ్వాలి**

**– టిడిపి మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్**

లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ : స్రిప్ట్ .గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రత కు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు యనమల మదనమోహన్,మండల అభివృద్ధి అధికారి రెడ్డన్న లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర..స్వచాతాహీ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద ఏర్పాటు చేశారు. మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్,ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు ఉమాపతి రెడ్డి,మండల అధికారి రెడ్డన్న,అంగన్వాడీ సూపర్ వైజర్లు తో కలిసి మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో మండల అధికారులు, ఐసిడిసి సూపర్వైజర్లు, టిడిపి శ్రేణులు పరి శుభ్రత కార్యక్రమం తో పాటు ప్రతిజ్ఞ నిర్వహించారు.అనంతరం స్వచ్ఛ రథం ను ప్రారంభించి దానివల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ స్వచ్ఛ రథం గ్రామాలలో వెళ్లి తడి చెత్త పొడి చెత్త తదితర వ్యర్థాలను సేకరించి వాటి తగ్గట్టుగా ధరలు నిర్ణయించి సరుకులను ప్రజలకు అందజేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ప్రతి గ్రామీణ ప్రాంతం స్వచ్ఛగా



ఉండాలని ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టిందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుల నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినకు కృషి చేస్తున్నట్లు యనమల మదనమోహన్ తెలియజేశారుఈ కార్యక్రమంలో అనంతపురం గ్రామ అధ్యక్షులు సహదేవ, శంకర్, కిరణ్, రామాంజనేయులు, రిజ్వాన్, దేవానంద రెడ్డి, ముక్తార్ అహ్మద్, బోనాల ధన, ఆర్కే హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఇ.ఓల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**– అధ్యక్ష,కార్యదర్శులుగా ఆర్,రెడ్డిశేఖర్,పి.మనోహర్**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా మండల విద్యాశాఖాధికారులు (ఎం.ఇ.ఓ) సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఆర్.రెడ్డి శేఖర్ (బి.కొత్తకోట),మనోహర్ (పెద్దమండ్యం)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వర్చువల్ విధానంలో సంఘ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా అధ్యక్ష,కార్యదర్శుల తోపాటు జిల్లా ఉపాధ్యక్షులుగా కె.ద్వారకానాథ్ (కురబలకోట),ఎం.చక్రి నాయక్ (లక్కిరెడ్డి పల్లె), గౌరవాధ్యక్షులుగా పి.సురేంద్రబాబు (గుర్రంకొండ)లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. నూతన కార్యవర్గానికి బి.కొత్తకోటకు చెందిన ఎస్టీయు అన్నమయ్య జిల్లా కార్యదర్శి బొమ్మిశెట్టి చలపతి తమ సంఘం తరపున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి,ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చడానికి కృషి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎంఈఓల సంఘానికి ఎస్టీయూ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చర్యలను ఖండిస్తున్నాం

**– బీజేపీ మాజీ ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరి శంకర్**



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఇండియా ఏఐ ఎక్స్‌పో లో నిన్నటి రోజు ఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీ గుండాలు భారత మండపం పై దాడి చేసి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించడం చాలా బాదాకారమని బీజేపీ మాజీ ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరి శంకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన దౌర్జన్య దుందుడుకు చర్యలకు ఆ పార్టీ రాహుల్ గాంధీ బాధ్యత వహించి ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీ పార్టీ నాయకులకు బేష రత్తుగా వారి వ్యాఖ్యలు ఉపసంహా రించుకోవాలని కోరారు. అంతే కాకుండా బీజేపీ నాయకులు ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుల పార్టీ, దేశ సూపరిపాలన అందించే ప్రధానమంత్రి మీద ఇటువంటి చేయకూడని వ్యాఖ్యలు చాలా బాదాకారమన్నారు. ఇది మన దేశం అభివృద్ధి పదం లో పోతుంటే ఓర్వలేక చేస్తున్న అసమర్థగా ప్రదర్శనగా భావిస్తున్నాం అని అర్థం అవుతోందని స్పష్టం చేశారు.

## ఎంబిఏ విద్యార్థులు నాయకత్వ, విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంచుకోవాలి

**– విశ్వంలో ది ఇన్‌సైట్ ఎక్స్చేంజ్ – కన్వే యువర్ కంటెంట్ ప్రోగ్రాం**

కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం ఎంబీఏ విభాగం వారిచే ఇన్సైట్ ఎక్స్చేంజ్ – కాన్వె యువర్ కంటెంట్ అనే అంశంపై గ్రూప్ డిస్కషన్స్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ప్రోగ్రాం కో– ఆర్డినేటర్ టి.బాలభారతి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనల మార్పిడి,అభిప్రాయాలను ప్రభావంతంగా వ్యక్తపరచి తద్వారాతమ ఆలోచనలు,సృజనాత్మకత మరియు జ్ఞానాన్ని పెంచుకోవచ్చని తెలుపుతూ వివిధ సమకాలీన అంశాలపై చర్చించడం ద్వారా కమ్యూనికేషన్,నాయకత్వం మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు.అనంతరం విభాగాధిపతి డాక్టర్ జి.ల్.మీనా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి,భవిష్యత్ ఉద్యోగావకాశాలకు అవసరమైన వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేస్తుందని తెలుపుతూ ఇంకా కమ్యూనికేటివ్ స్కిల్స్ ను బాగా నేర్చుకోవాలని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ది ఇన్‌సైట్ ఎక్స్చేంజ్ – కన్వే యువర్ కంటెంట్ అంటే వివిధ సమకాలీన అంశాలపై చర్చించడం ద్వారా కమ్యూనికేషన్,నాయకత్వం మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంచుకోవాలని తెలుపుతూ ఇంకా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి,భవిష్యత్ ఉద్యోగావకాశాలకు అవసరమైన వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,డీన్ డాక్టర్ బి.శంకర్ నాయక్ ఎంబిఏ హెచ్ఓడి డాక్టర్ జి.ల్.మీనా,కో–ఆర్డినేటర్ టి.బాలభారతి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**– ఎస్టీయు ముఖ్యనాయకుల పిలుపు**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్లకు,మేనిఫెస్టో చెప్పిన హామీలు అమలు కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం దశల వారి ఉద్యమ కార్యచరణలో భాగంగా ఫిబ్రవరి 25న ఛలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్టీయు అన్నమయ్య జిల్లా రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ఎస్టీయు జిల్లా కార్యాలయం నుండి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటన విడుదల చేస్తూ 12వ వేతన సవరణ సంఘం(పిఆర్సీ) రిపోర్టు వచ్చేవరకు 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్, గ్యారెంటీ పెన్షన్ స్కీంలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగులో ఉన్న నాలుగు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని,పిఎఫ్,ఏపీజిఎల్ఐ,సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ అవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ సౌలభ్యాలు విడుదల చేయాలని, 2025లో బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలనే డిమాండ్లతో ఫిబ్రవరి 25న విజయవాడలో జరిగే మెగా ధర్నాకు జిల్లాలోని ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్సులు అంకం శివారెడ్డి,పోకల మధు సూదన,రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కడియాల మురళి, రాష్ట్ర కార్యదర్శి మోహన్,రాష్ట్ర నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రాజారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి మోహన్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.




## హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకుందాం

**– రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు**

చిట్వేలి మేజర్ న్యూస్ :హెల్మెట్ ధరించి ప్రతి ఒక్క వాహనదారుడు



ప్రమాదాల నుండి కాపాడుకునే విధానాన్ని అలమర్చుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్ ధరించకపోతే జరిగే ప్రమాదాలపై ప్రజలకు పూర్తి అవగాహన అవసరమని రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. శనివారం, సాయంత్రం చిట్వేలి పట్టణంలో పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోని కొందరు ప్రజలు హెల్మెట్ ధరించి చిట్వేల్ జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలను అనుసరించి ఈ యొక్క అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా హెల్మెట్ ధరించడం పై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టామన్నారు. మైనర్ పిల్లలకు బైక్ ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి పిల్లల తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించి ఇంటి దగ్గర నుంచి బయటికి వస్తే తిరిగి వెళ్ళేటప్పుడు కూడా ఆ ఇంటిలో మన కోసం ఎదురు చూసేవారు ఉన్నారని గుర్తుంటుందని గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ఉండడం ద్వారా ఆ ప్రమాదాల నుండి మనకు మనం కాపాడుకునే ఒక కవచం హెల్మెట్ అని ప్రజలకు తెలియజేశారు. సీఐ,ఎస్ఐ, సిబ్బందితో వారు హెల్మెట్ ధరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ వర్ధంతి విజయవంతం చేయండి..



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలో ఆదివారం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వేడుకలను విజయవంతం చేయాలని మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకల్లోకి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి తొండూరు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వైఎస్ మధు రెడ్డి హాజరవుతున్నారు అన్నారు అందువల్ల పులివెందుల పట్టణము నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో వచ్చి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి కులమాతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు

## ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు ఆహ్వానం..



బద్వేల్ మేజర్ న్యూస్.. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు ఆహ్వానం పలికిన ప్రసన్న వెంకటేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ పాలకమండ సభ్యులు . బజాజ్ నియోజకవర్గం శ్రీ లక్ష్మిప్రసన్న వెంకటేశ్వర దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానికబద్వేల్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ చేతుల మీదగా లక్ష్మీ పాలెం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవా లకు సంబంధించిన పుస్తకాలను గోడపత్రాలను ఆవిష్కరించారు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 26వ తేదీ ప్రారంభమై మార్చి నెల 8వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చాటకొండ సత్య సంజీవ కుమార్ టిడిపి నాయకులు వెంగల్ రెడ్డి మెంటా చంద్రయ్య ఒంటె పేరయ్య గానుగపెంట శ్రీనివాసులు రైస్ మిల్లు ప్రసాద్ చెవుల ప్రసాదు అమర్నాథ్ రెడ్డి రామచంద్రారెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆలయ ఈవో రామలింగారెడ్డి ఆలయ అధికారి కొండయ్య పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చీఫ్ ఇంజనీర్ రవి కిరణ్‌ను కలిసిన ఎన్జీఓలు

కడప టౌన్ ,మేజర్ న్యూస్: ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్ట్) గా రవి కిరణ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.సీఈ కి పుష్పగుచ్చం, ఎన్జీవోల డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వి.పోల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి. పద్మనాభరావు,ఇరిగేషన్ డిపార్ట్మెంటు అధ్యక్షులు పి. శైలేశ్వర్ రెడ్డి,బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్ రాఘవరెడ్డి,పి. రామకృష్ణారెడ్డి,అంజాద్,జ్యోతి రెడ్డి,సురేంద్ర,ధనరాజు నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.కాటమయ్య, ఉపాధ్యక్షురాలు ఎస్.జానకి తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి కోర్సుల యొక్క లక్ష్యం : ఉపాధ్యాయులు నెరవేర్చాలి



చిట్వేలి, మేజర్ న్యూస్; రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు నేటి మధ్యాహ్నం చిట్వేలి మండల విద్యాశాఖ అధికారులు కాజా మొయిద్దీన్, ఈశ్వరయ్య మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ క్లస్టర్ హెడ్మాస్టర్ దుర్గరాజు ఆధ్వర్యంలో క్లస్టర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ప్రతి నెలలో మూడవ శనివారం ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు క్లస్టర్ మీటింగు నిర్వహించడం వలన విద్యా ప్రమాణాలను పెంచడం విద్యా బోధనలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమాల యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సంబంధించి,త్వరలో నిర్వహించబోయే గ్యారెంటీ ఫౌండేషనల్ లెటర్ సి అండ్ న్యూమరాసి తుది మదింపు పరీక్ష గురించి స్పష్టంగా చర్చించడం జరిగింది.ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో పరాక్ నిర్వహించే ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ గురించి అవగాహన కల్పించడమైనది. ఆంగ్లము మరియు గణితమునకు సంబందించిన సామర్థ్యాలు, అలాగే వీటికి సంబందించిన ఒక్కో అంశానికి సంబంధించి ప్రశ్నల నిధిని గురించి విపులకరించడమైనది. చివరగా టీచ్ టూల్ గురించి కూడా అవగాహన పరచడమైనది. సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ కస్టర్ ఉపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ,రాబోవు 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేలా ప్రభుత్వం ఇచ్చిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా ఉపాధ్యాయులు మంచి ప్రణాళికతో విద్యార్థులను సిద్ధం చేయాలని,రాబోవు విద్యాసంవత్సరానికి ముందుగానే ఈ నెలలోనే అడ్మిషన్ల ప్రచారం కోసం, ఉపాధ్యాయులు చుట్టుపక్కల గ్రామాలలోని విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి, ప్రభుత్వ పాఠశాలల యొక్క సౌకర్యాలను విద్యా ప్రమాణాల గురించి వివరించాలని తెలిపారు.తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని తెలిపారు.ప్రస్తుతం తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చి నెల 12వ తేదీ నుంచి పదవ తరగతి సిలబస్ కి సంబంధించిన బ్రిడ్జి కోర్సులను ప్రారంభించి రాబోవు విద్యాసంవత్సరానికి మంచి పునాదులు వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది.కాబట్టి ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి రాబోవు విద్యాసంవత్సరానికి 10వ తరగతికి విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల యందు మంచి పునాది వేయాలని కోరారు. చివరిగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు రిక్రియేషన్ గేమ్స్ నిర్వహించి విజేతలకు మండల విద్యాశాఖ అధికారి ఖాజా మొయిద్దీన్ మరియు క్లస్టర్ హెడ్మాస్టర్ బి దుర్గరాజు బహుమతులు అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్, చిన్నయ్య, ప్రతాప్, కామాటం వెంకటేశ్వర్లు,బాలసుబ్రమణ్యం, భాస్కర్ రెడ్డి, గంగా భవాని ,సోఫియా సి ఆర్ ఎం టి చంద్రశేఖర్, ప్రత్యేక అవసరాల విద్య ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# వైసీపీ ఎమ్మెల్సీలు చేసింది మహాపరాధం

- చెప్పులు, బూట్లు వేసుకొని శ్రీవారి చిత్రపటాలతో నిరసన తెలపడం అనైతికం
- ఫోటోలను ప్లకార్డులా వాడి విసిరేయడం క్షమించరాని పాపం
- హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా ప్రవర్తించిన తీరుపై మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలి
- వైసీపీ తీరును హిందూ సమాజం ఖండించాలి
- చిట్వేలు మండలం జనసేన నాయకులు మాదాసు నరసింహ



చిట్వేలి మేజర్ న్యూస్ : 'శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు మహారాధానికి పాల్పడ్డారు. చెప్పులు, బూట్లు వేసుకొని శ్రీవారి చిత్రపటాలను తీసుకెళ్లడమే కాకుండా... వాటిని ప్లకార్డుల మాదిరిగా వాడటం, వాటిని విసిరేసి మహా పాపానికి ఒడిగట్టార'ని మాదాసు నరసింహ, ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా ప్రవర్తించిన వైసీపీ పార్టీ ప్రజా క్షేత్రంలో ఉండే అర్హత కోల్పోయిందని మండిపడ్డారు. వాళ్లకు దేవుడంటే భయం, భక్తి లేదని, ప్రజల ధార్మిక విశ్వాసాలపై అసలు గౌరవమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. , శనివారం చిట్వేలు జనసేన పార్టీ కార్యాలయంలో మాదాసు నరసింహ మాట్లాడుతూ "చెప్పులు, బూట్లు వేసుకొని స్వామి వారి ఫోటోలతో వైసీపీ ఎమ్మెల్సీలు నిరసన దిగడం మహాపాపం. మండలిలో స్వామివారి చిత్ర పటాలను విసిరికొట్టడం దుర్మార్గం. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా వైసీపీ చర్యలు ఉన్నాయి. హిందూ సమాజానికి వైసీపీ పార్టీ తక్షణమే క్షమాపణలు చెప్పాలి. హిందూ సమాజం వైసీపీ చర్యలను తీవ్రంగా ఖండించాలి. మా నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు.. మాకు అన్ని మతాలను గౌరవించాలని చెప్పారు.

### పెన్షన్లపై వైసీపీది కాకి గోల

పెన్షన్లు తగ్గించేశారు అని వైసీపీ నాయకులు గోల చేస్తున్నాడు. వైసీపీ హయాంలో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి వెయ్యి పెంచి ఇచ్చాము. పెన్షన్లపై నానా యాగి చేస్తున్న వైసీపీ నాయకులు ఒకసారి ప్రతి నెలా 1వ తేదీన వీధుల్లోకి వచ్చి చూస్తే తెలుస్తుంది. పెన్షన్లు ఏ విధంగా పక్కాగా పంపిణీ చేస్తున్నారో.. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక పెన్షన్ మొత్తాన్ని అందిస్తోంది కూటమి ప్రభుత్వం. రూ.4 వేలు నుంచి రూ.15 వేలు వరకూ పెన్షన్ అందిస్తోంది. ఎమ్మెల్యేలు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్ళి పెన్షన్ అందిస్తున్నారు. మాదాసు నరసింహ అన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో6 తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ : లక్కిరెడ్డిపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్లో 2026 27 విద్యాసంస్థలకు సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 23 నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వారాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా ఈనెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చన్నారు ఆన్లైన్ కు విద్యార్థి చదువుతున్న స్టడీ సర్టిఫికెట్ అమ్మ నాన్న విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్లు ఆన్లైన్ లో పొందుపరచాలన్నారు ఎస్సీ ఎస్టీలకు 125 రూపాయలు బీసీ ఓసీలకు 200 రూపాయలు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ఏప్రిల్ 12వ తేదీన ఆదివారం ఏపీ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు పూర్తి చేసిన దరఖాస్తులను ఏపీ మోడల్ స్కూల్ లో అప్పగించాలన్నారు వివరాలు కోసం 77 806 24 220 నెంబర్ ని సంప్రదించమన్నారు



## వైవీయూను సందర్శించిన పార్వతీపురం ఎస్.పీ.బీ.వీ.డీ.సభ హైస్కూల్ విద్యార్థులు

సిద్ధవటం, మేజర్ న్యూస్ : కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని సిద్ధవటం మండలం, పార్వతీపురానికి చెందిన ఎస్.పీ.బీ.వీ.డీ.సభ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. విద్యా పర్యటనలో భాగంగా విద్యార్థులు వర్సిటీలోని ఫైన్ ఆర్ట్స్ విభాగం, జియాలజీ విభాగం , బొటానికల్ గార్డెన్‌లను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఫైన్ ఆర్ట్స్ విభాగం హెడ్ శ్రీ మృత్యుంజయ రావు, చినరాయలు , జియాలజీ, సైకాలజీ విభాగాల అధిపతి లాజర్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. ఫైన్ ఆర్ట్స్ లోని కళాఖండాలు, జియాలజీలోని శిలలు, బొటానికల్ గార్డెన్‌లోని విభిన్న మొక్కల ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ , హెడ్ మాస్టర్ ఎం.డి. మధుసూదన్, సైన్స్ టీచర్ విశ్వనాథ్ రావు, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఫైర్ మాక్ డ్రిల్




ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : ప్రొద్దుటూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న నారాయణ టెక్నో స్కూల్ నందు సిబ్బంది , విద్యార్థులకు జిల్లా అగ్నిమాపక అధికారి యు శరత్ బాబు, ప్రొద్దుటూరు సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పాలగిరి బసివి రెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము నందు స్కూల్ నందు ఏర్పాటు చేయబడిన అగ్నిమాపక పరికరాల ఉపయోగము మరియు ఉపయోగించే విధానం గురించి అదేవిధంగా అత్యవసర సమయాలలో ఏవిధంగా సురక్షిత ప్రాంతానికి రావాలి గాయపడిన వాళ్లను ఏ విధంగా సురక్షితంగా తరలించాలి అనే విషయాలపై విద్యార్థులతో చేయించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమములో నారాయణ స్కూల్స్ ఏజీఎం శివ , బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టకు చేరిన ఇంటర్మీడియట్ పరీక్ష ప్రశ్నాపత్రాలు

ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ : మండల కేంద్రమైనఒంటిమిట్ట: ఈనెల 23 నుంచి ప్రారంభం కాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి శనివారం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ కి సెట్ 3 పరీక్ష పత్రాలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఎస్బి ఆర్ఎస్ జూనియర్ కాలేజ్ చీఫ్ సూపర్డెంట్ జి. పోతన పరీక్ష పత్రాలను భద్రత నిత్య ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో అప్పుచెప్పారు. అనంతరం అనంతరం చీఫ్ సూపర్డెంట్ మాట్లాడుతూ.. ఒంటిమిట్ట జడ్పీహెచ్ఎస్ లోని ప్లస్ వన్, సిద్ధవటం జడ్పీహెచ్ఎస్ ప్లస్ వన్, ఎస్బిఆర్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు 108 మంది ఎస్ బి ఆర్ ఎస్ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాయునున్నారు. దానికి సంబంధించి సెట్ 3 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ప్రశ్న పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పుచెప్పమన్నారు.



# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ పథకాలను అమలు చేయాలి

- రైతుల ప్రయోజనాలకై శీతల గిడ్డంగులు,పల్ప్ యూనిట్లు నెలకొల్పాలి
- అన్నమయ్య జిల్లాకు మదనపల్లె పేరు చేర్చడమంటే బలిజలను చులకన చేయడమే
- రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : గత నాలుగు ఏళ్లుగా మదనపల్లె జిల్లా కోసం బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేయడం జరిగిందని,అది జరగక పొగ అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మార్చడం జరిగిందని రాయల్ యూత్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ అన్నారు.శనివారం రాయల్ యూత్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పేరును శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా పెట్టాలని కోరుతూ బిసి రాష్ట్ర మంత్రి జనార్ధన్ రెడ్డికి,ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులకు, కూటమీ పార్టీల నాయకులకు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.అయితే బలిజల విజ్ఞప్తిని పరిగణలోకి తీసు కోకుండా అన్నమయ్య జిల్లాకు మదనపల్లె అన్నమయ్య జిల్లాగా మార్చడమంటే బలిజ సామాజిక వర్గాన్ని చులకన చేయడమేనన్నారు.జిల్లా కేంద్రమైన మదనపల్లె నందు మహిళలు,యువత,విద్యార్థులు,నిరుద్యోగులకం ఉద్యోగ మరియు ఉపాధి కల్పన కోసం ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ




సమావేశాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడి సబ్సిడీ రుణాలు అందించే గట్టి ప్రయత్నం చేయాలని కోరారు.మదనపల్లి డివిజన్ పరిధిలో అత్యధికంగా రైతులు టమోటా పంట సాగు చేసుకుంటున్నారని, అయితే సరైన గిట్టుబాటు ధరల లేక మద్దతు ధరలు అందక రైతులు అప్పులు ఊబిలో చిక్కుకుపోతున్నారని,అంతే కాకుండా మామిడి,పూలు, కూరగాయలు, ఉద్యానవన పంటలు సాగు రైతులు వున్నారని,వారి కోసం ప్రభుత్వం వెంటనే శీతల గిడ్డంగులను నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా చేనేత రంగానికి కేంద్రంగా మదనపల్లె వృద్ధి చెందుతున్న నేపథ్యంలో మహిళలు,నేతన్నలకు చిన్న తరహా పరిశ్రమలు,హ్యాండ్లూమ్స్, పవర్ లూమ్స్ ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్ఎంఈ కింద సబ్సిడీ రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కాగా సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులతో మదనపల్లెను ఐటి హబ్ గా ఏర్పాటు చేసేందుకు యువతకు విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విదేశాలు ఇతర రాష్ట్రాల్లో అందించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై శాసనసభ సమావేశాలు ముగిసేలోపు ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించి వీటిపై ప్రభుత్వం స్పందించే విధంగా ఒప్పించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి,విద్యాశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. యువత, విద్యార్థులు, రైతులకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లడంతో వ్యసనాలకు బానిసై కుటుంబాలకు దూరమవుతున్నారని గుర్తు చేశారు. స్వల్ప కాలంలో ఆదాయం పెంపొందించే విధంగా నియోజకవర్గంలో చేతివృత్తులు, స్వయం ఉపాధి రంగాల్లో యువతను,నిరు ద్యోగులను ప్రోత్సహించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు.నియోజకవర్గం, జిల్లా కేంద్రంలో దీర్ఘకాలిక ప్రయోజనాలను పరిగణలోనికి తీసుకుంటూనే యువత, మహిళలు, రైతాంగం, నిరుద్యోగులను ఆదుకునే గట్టి ప్రయత్నాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# బ్రీజా వాహనాన్ని ఢీకొన్న కెమికల్ లారీ

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని రంగనాథ స్వామి ఆలయం సమీపంలో బ్రీజా వాహనాన్ని కెమికల్ ట్యాంకర్ లారీ ఢీకొంది. పోలీసుల కథన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు వెళ్లి తిరిగి పార్నపల్లి రోడ్డు వైపు వెళ్తున్న బ్రీజా కార్ వాహనాన్ని కదిరి వైపు నుంచి వస్తున్న కెమికల్ లారీ ఢీకొంది. ఈ ప్రమాద సంఘటనలో బ్రీజా వాహనం ముందుభాగం అంతా పూర్తిగా దెబ్బతినింది వాహనంలో ప్రజలకు మాత్రం ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ విషయం తెలుసుకున్న ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి సంఘటన స్థలాల కి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు



నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# భావి తరాలకు ప్రకృతి వనరుల ప్రసాదిద్దాం..

**- ప్రిన్సిపల్ డా. కె.వెంకట సుబ్బా రెడ్డి...**

బద్వేల్ మేజర్ న్యూస్..ప్రకృతి వనరులను సద్వి నియోగి పరుచుకొని భావి తరాలకు ప్రకృతి వనరుల ప్రసాదిద్దాంమని అదేవిధంగావృధా అనేదివద్దు- సద్వినియోగమే ముద్దుఅని బిజీ వేముల వీరారెడ్డి కాలేజీప్రిన్సిపల్ డా. కె.వెంకట సుబ్బా రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలోని ఎస్ ఏ ఎస్ ఏనోడల్ ఆఫీసర్ సి.హెచ్. ఈశ్వరయ్య గారు ఏర్పాటు చేసిన స్వర్ణంధ్ర-స్వచ్ఛంధ్ర జీరో లిటిల్ గవర్నెన్స్ ప్రోగ్రామ్ చెత్త రహిత పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మన దేశంలో ప్రకృతి నుండి మన జీవన మనుగడకు కావలసిన వివిధ రకాల వనరులను సంవృద్దిగా పొందగలుగుతున్నాము. వాటిని ఒకసారి వినియోగించుకున్నాక వ్యర్థాలను వృధా చేయకుండా తిరిగి మరొక రకంగావినియోగించుకొనే విధంగా ఆలోచించి, ప్రకృతి వనరులను సద్వి నియోగిపరుచుకొని భావి తరాలకు ప్రకృతి వనరుల కొరత లేకుండా చేద్దామని చెప్పారు.నోడల్ ఆఫీసర్ సి.హెచ్. ఈశ్వరయ్య గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాలను పూర్తిగా ఆపివేయాలని, రాష్ట్రాన్ని ప్రమాధకరమైన ప్లాస్టిక్ నుంచి కాపాడుకోవలసిన భాద్యత మనమీద ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలోవిద్యారని,విద్యార్థుల తో పాటు అధ్యాపక, అధ్యాపకే తర సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్టీయు ఛలో విజయవాడను జయప్రదం చేద్దాం

## – ఛలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ

కలసపాడు మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఈనెల 25న ఎస్టీయు చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి పిలుపునిచ్చారు.

ఎస్టీయు చేపట్టిన దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా మూడవదశ పోరాట కార్యక్రమమైన ఛలో విజయవాడ కార్యక్రమం పోస్టర్ ను కలసపాడులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ 11వ పిఆర్సీ గడువు సమీపించి మూడు సంవత్సరాలు సమీపిస్తున్నప్పటికీ కమిషన్ నియామకంలో గాని, మధ్యంతర భృతి ప్రకటనలో గాని ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు సరిగా లేదన్నారు. వెంటనే పిఆర్సి కమిషనర్ ను నియమించి, 30శాతం ఐఆర్ ను ప్రకటించాలన్నారు.అదేవిధంగా సిపిఎస్ రద్దు విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు.సిపిఎస్ కు ప్రత్యామ్నాయం ఓపిఎస్ తప్ప మరోదానిని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు.పెండింగులో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు.గత ప్రభుత్వము నుంచి పెండింగులో ఉన్న సుమారు 30వేల కోట్ల పైబడినబకాయిల చెల్లింపులపై స్పష్టమైన రూట్ మ్యాప్ ను ప్రకటించాలన్నారు. కేజీబీవీలు తదితర సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ,ఉపాధ్యాయుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు తీవ్ర అన్యాయం అన్నారు. 2003 డీఎస్సీ




ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం వెంటనే ఓపీఎస్ ను అమలు చేయాలన్నారు.పదవీ విరమణ చెందిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సంవత్సరాల తరబడి చెల్లించక పోవడం దారుణమన్నారు. పదవీవిరమణ చెందిన మరుసటిరోజే ఆర్థిక ప్రయోజనాలను చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. పై సమస్యల పరిష్కార విషయంలో ప్రభుత్వం దృష్టి సారించి,తగు చర్యలు చేపట్టకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు కే.సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు బి.ఎన్.వి.ప్రసాద్, జి.రమణారెడ్డి, రీజనల్ ఆఫీస్ ఇంచార్జ్ కె.శ్రీనివాసులు, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ, ఎం.బాలరాజు నాయక్, జిల్లా కౌన్సిలర్లు విజయభాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, గురప్ప తదితర మండలశాఖ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెత్త తరలించే మినీ వాహనం ఏర్పాటు చేయండి..



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గ కేంద్రం గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి దిశగా పయనిస్తోంది. అయితే అందుకు తగ్గట్టు పారిశుధ్య నిర్వహణ పనులు అంతంత మాత్రమే జరుగుతోంది. మండల కేంద్రంలో చెత్త సేకరణకు ఒక ట్రాక్టర్ తో పాటు పారిశుధ్య సిబ్బంది కేవలం నలుగురే ఉన్నారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల పరిషత్ అధికారులు వెంటనే స్పందించి అదనంగా పారిశుధ్య కార్మికులను నియమించి మినీ చెత్త తరలించే వాహనాన్ని ఏర్పాటు చేయకపోతే తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం చెత్త కేంద్రంగా మారడం ఖాయం.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో చెత్త సంపద కేంద్రాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని తడి పొడి చెత్తలను వేరు చేసి సంపద సృష్టించాలని పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ ప్రజలకు పడి పడి చేతులపై అవగాహన కల్పించాలన్నారు. చెత్తను క్లాప్ మిత్రులకు అందిస్తే వారు ఆ చెత్త వర్మ కంపోస్టులు తయారు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజనల్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణయ్య, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## చెత్త రహిత గ్రామాల అభివృద్ధి చెయాలి

### – స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర

### – ఎంపీడీవో సుబ్బారెడ్డి

### – డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ

దువ్వూరు, మేజర్ న్యూస్ : చెత్త రహిత పరిపాలనప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర దేకార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోనిదువ్వూరు, చింతకుంట పాఠశాలలో,స్వచ్ఛ్ ఆంధ్ర పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో సుబ్బారెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, దువ్వూరు గ్రామ సర్పంచ్ దండు చెన్నరాయుడు మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు సూచించారు.100% మూలంలోనే చెత్త వర్గీకరణ ప్రతి రోజు చెత్త రహిత అలవాట్లు, ప్రజల భాగస్వామ్యం పెంపు శుభ్రతతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం, అవగాహన కార్యక్రమాలు

జీరో వేస్ట్ అవగాహన ర్యాలీలు, వార్డు / గ్రామ స్థాయి శుభ్రత డ్రైవ్‌లు

చెత్త ఎక్కువగా ఉన్న ప్రాంతాల గుర్తింపు ఙ శుభ్రపరచడం,

వ్యర్థ నిర్వహణ బలోపేతం, తడి, పొడి, హానికర చెత్త వేర్వేరు సేకరణ, ఇంటింటికి చెత్త సేకరణ వ్యవస్థ బలోపేతం, ఇంటి కంపోస్టింగ్, కమ్యూనిటీ కంపోస్టింగ్ ప్రోత్సాహం, యం ఆర్ ఎఫ్ లు ఙఆర్ ఆర్ ఆర్ సెంటర్ల పనితీరు ప్రదర్శన, ప్రత్యేకంగా ఈ – వేస్ట్ సేకరణ డ్రైవ్, సమాజ భాగస్వామ్యం, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, ఎస్ హెచ్ జి లు, పారిశుధ్య కార్మికులకు జీరో వేస్ట్ మోడల్స్, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాల ప్రోత్సాహం, చెత్త వేయడంపై జరిమానాల అమలు, పోటీలు ఉత్తమ శుభ్రమైన వార్డు, ఉత్తమ జీరో వేస్ట్ సంస్థ, ఉత్తమ వేర్వేరు చెత్త వర్గీకరణ కాలనీ, డాక్యుమెంటేషన్, బిఫోర్ ఙ ఆఫ్టర్ ఫోటోలువిజయ కథనాలు, వీడియో రీల్స్, ఎస్ ఏ ఎస్ ఏ యాప్‌లో నివేదిక అప్లోడ్, అమలు మార్గదర్శకాలు చేయడం జరిగింది కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆవేర్ గ్రూప్ సంస్థ ద్వారా పేషంట్లకు వైద్య పరికరాలు పంపిణీ..

కలసపాడు మేజర్ న్యూస్ : పాన్ ఇండియా , సి. యస్.ఆర్ సంస్థ కార్యక్రమం లో బాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి విజయ వాడ మరియు అవేర్ గ్రూప్ సంస్థ కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలసపాడు కు అవసరమైన పేషెంట్ లకు తగిన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు 1.ఆటో క్లేవ్, 2.ఇ.సి. జి మిషన్, 3.ఇన్వేటర్,4.పేషెంట్ బెడ్ 5.మంచం,పేషెంట్ లను పరీక్షించు టేబుల్ 2 లక్షలకు విలువైన పరికరాలను స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ కోటిరెడ్డి, స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ కల్యాణ్ చక్రవర్తి, వైద్యాధికారి కంభంపాటి సాయి తేజ తో కలసి పరికరాలను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో రీజినల్ మేనేజర్ కోటిరెడ్డి మాట్లాడుతూ మా సంస్థ ద్వారా అందజేసిన ఈ పరికరాలు రోగులకు ఇంత కంటే మెరుగైన సేవలు అందజేస్తామని ఆశిస్తున్నామని వారు తెలిపారు. వైద్యాధికారి డా కంభంపాటి సాయి తేజ మాట్లాడుతూ జిల్లాలోనే కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎన్నుకొని వైద్య పరికరాలు అందజేయడం గొప్ప విషయమని సంస్థను అధికారులను ప్రశంసించారు. ఇవి పేషెంట్ లకు మెరుగైన సేవలకు తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో సామాజిక అధికారి వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో రైతులకు మెరుగైన సేవలను అందించాలి -- డా. జి. శివనారాయణ.



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ రెండవ రోజు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పలు కేంద్రాలను సందర్శించి అధికారులకు, శాస్త్రవేత్తలకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కేవికే నమూనా క్షేత్రంలోని వర్మికంపోస్ట్ తయారీ కేంద్రం, పుట్టగొడుగుల పెంపక కేంద్రం, కోళ్లు, గొర్రెలు, మేకల పెంపక కేంద్రం, ఉద్యాన పంటల ప్రదర్శన కేంద్రం, చిరుదాన్యాల విలువ జోడింపు కేంద్రం మరియు వ్యవసాయ యంత్ర పరికరాల విభాగాన్ని పరిశీలించారు. రైతులకు ఆధునిక సాంకేతికతను చేరువ చేసి, సేవలను మరింత విస్తృతం చేయాలని ఆయన సూచించారు. అలాగే కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, నిర్వహణలో మెరుగులు దిద్దేందుకు తగు సలహాలు అందించారు.రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా డా. శివనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. అంకయ్య కుమార్, ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి, వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు డా. జి. ప్రభాకర రెడ్డి, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. యన్. కృష్ణప్రియ, కేవికే శాస్త్రవేత్తలు డా. యస్. ప్రశాంతి, డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతలకు రోడ్డుకు ప్యాచ్లు..

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి ప్రధాన రహదారులు గత కొంతకాలంగా రోడ్లు గుంతల మయమై పలు ప్రమాదాలు జరిగి వాహన చోదకులు ఆసుపత్రి పాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ విషయమై పలుమార్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. ఈ విషయమై గతశివరాత్రి ఉన్నతాధికారులు స్పందించడంతో ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఆలస్యంగా స్పందించారు. తంబళ్లపల్లె నుండి మొలకలచెరువు, మదనపల్లి, పెద్దమండెం రహదారులతో పాటు మల్లయ్య కొండ కింద వరకు గుంతల మయమైన రోడ్లలో తారు ప్యాచింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.





## మసీద్ ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలి

### – ఇఓకు వినతిపత్రం అందజేసిన ముస్లింలు

వేంపల్లె మేజర్ న్యూస్:పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా మసీదు పరిసర ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డిని కోరారు. శనివారం ముస్లిం సోదరులు ఇఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా మసీదు పరిసరాల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని, అలాగే వీధి దీపాలు కూడా మరమ్మతులు చేపట్టాలని విన్నవించారు. దీంతో స్పందించిన ఇఓ వెంటనే చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పఠాన్ రహంతుల్లా, ఖదీరుల్లా, రాహుల్, బాబా గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి వెండి తొడుగులు వితరణ



సంబేపల్లి మేజర్ న్యూస్ : సంబేపల్లి కస్పాలోని రామాలయంలో వెలసియున్న శ్రీ వీరాంజనేయ స్వామికి సంబేపల్లి గ్రామ వాస్తవ్యులైన సరస్వతి.శ్రీధర్, సరిత దంపతులు వారి కుటుంబ సభ్యులు వెండి తొడుగులు వితరణ చేశారు. శనివారం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు భరద్వాజ శర్మకు హస్త ద్వయము, పాద యుగ్మము, గదా, గంట, కిరీటము, స్వామి వారి వాలముకుచ్చు అందజేశారు. శాస్త్రోత్తరంగా పూజలు నిర్వహించి ఆలయంలో భద్రపరిచారు.

## పదో తరగతి ఫలితాల శాతం పెంచడమే లక్ష్యం

### – జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్

దువ్వూరు, మేజర్ న్యూస్:ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం దువ్వూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి పదో తరగతి ఫలితాల శాతాన్ని గణనీయంగా పెంచాలని ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన బోధన అందించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేయాలి.విద్యార్థుల స్థాయికి అనుగుణంగా విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలి.వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రమణయ్యతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు, వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్, షేక్షావల్లి మరియు మండల పరిధిలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి: మున్సిపల్ కమిషనర్

మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు లోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు , వైస్ ప్రిన్సిపల్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్తరహిత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, శానిటజరీ ఇన్స్పెక్టర్ పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వచ్చిన వారిని ఎన్సిసి ఆధ్వర్యంలో స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలన్నారు. పారిశుధ్యం, స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనలో అధికారులు, ప్రజలు విద్యార్థులు భాగస్వామ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు చెత్త డబ్బాలను ఉపయోగించాలని తడి చెత్త పొడి చెత్త హానికర చెత్తను వేరు చేయాలని వేరు చేసే విధానాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు.శుభ్రత మీద ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలనేది సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని, నాలుగు రకాల చేత డబ్బాలు ఏర్పాటు చెత్తను ఇంటి వద్దనే వేరు చేయవచ్చునని చెత్త బయట వేయడం తగలబెట్టడం నేరమని పండుగ శుభకార్యాలకు చెత్త రహితంగా జరుపుకోవాలని చెత్త పారవేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచించాలని పరిసరాల పరిశుభ్రత స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్లాస్టిక్ని ప్రతి ఇంటి, పరిసరాలలో వాడకుండా చూడాలన్నారు. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి ఇంటికీ చెత్త సేకరణ వాహనాలు వస్తున్నాయని, వేరుచేసి వారికి ఇవ్వాలని చెప్పారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగించకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ శ్రీ బాల శివ డిగ్రీ కళాశాల



ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని వాటి నియమాలను అందరు పాటించాలని ప్రజా ప్రదేశాలను గౌరవించాలని చెత్త రహిత పాలనకు మద్దతు ఇవ్వాలని చెత్త రహిత పరిపాలనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పరిశుభ్రత మరియు పచ్చదనం, పర్యావరణాన్ని పరీక్షించడం, ఆర్థిక వ్యవస్థను పెంచడం, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మన బాధ్యత మన గౌరవమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత వైపు అడుగులు వేస్తూ స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవాలని దేశ సేవలో మేము వేసిన ముందడుగు సమాజ సేవలో– పరిసరాల పరిశుభ్రత కొరకు నేను ఆంధ్రప్రదేశ్ సాధించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సంకల్పనానికి కట్టుబడి ఉంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. కార్యక్రమం అనంతరం మున్సిపల్ కమిషనర్ రంగస్వామికి కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ చేసిన సేవలను అభినందించి మున్సిపల్ కమిషనర్ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు శానిటైజర్ సెక్రెటరీ పాల్గొన్నారు.

# డ్రగ్స్,మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

- వాటిని నివారించి సమాజాన్ని కాపాడాలి
- మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గా భవాని
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ మత్తులో యువత ఉన్మాదులుగా తయారవుతున్నారని డ్రగ్స్ ను నివారించాలని శనివారం ఉదయం మదనపల్లెలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గా భవాని అన్నారు.రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి పి.దుర్గ భవాని మాట్లాడుతూ మూడు రోజుల కిందట మదనపల్లిలో జరిగిన రిషిక ప్రియ హత్య గంజాయి మత్తులో మునిగితేలుతున్న కులవర్ధన్ గంజాయికి బానిసై ఏమి చేస్తున్నారో అని విచక్షణ కోల్పోయి అతి దారుణంగా చిన్న పాపను హత్య చేశారని మదనపల్లిలో ఒక చోట మాత్రమే ఇది జరుగలేదని విశాఖపట్నం, పుంగనూరు,నెల్లూరు,జమ్మలమడుగు,అనంతపురం రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో గంజాయికి బానిసలై తమ విచక్షణ కోల్పోయి ఏమి చేస్తున్నామో అర్థం కాక అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నార న్నారు. ప్రభుత్వాలు మాత్రం డ్రగ్స్ అక్కడ పట్టుకున్నాం,ఇక్కడ ధ్వంసం చేసాం అనే మాటలు తప్పితే మూలాలను కనుక్కొని వాటిని శాశ్వతంగా తుడిచి వేయడం లేదని విమర్శించారు.కొంతమంది ప్రజాప్రతినిధులు వారి స్వలాభాల కోసం వారి దగ్గర ఉన్న వారిని డ్రగ్స్ బానిసలుగా తయారు చేసుకొని ఉన్నారని అలాంటివారు గూండాలను,రౌడీలుగాను తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వినియోగం ద్వారా భవిష్యత్ ప్రశ్నార్థంగా మారే పరిస్థితి నెలకొందన్నారు.డ్రగ్స్ మత్తులో చేసే అరాచకాలు ఆ కుటుంబాలకు తీరని వేదన కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.మదనపల్లెలో చిన్నారిపై జరిగిన ఘటనకు డ్రగ్స్ కారణమన్నారు.తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని పేర్కొన్నారు.చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉంటూ భవిష్యత్ లక్ష్యాలను నిర్ధేశించుకోవాలని సూచించారు.యువత డ్రగ్స్,గంజాయికి బానిసలుగా మారితే జరిగే అనర్థాలు అనేకమన్నారు.డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.పోలీసులు పూర్తి అధికారాలతో పనిచేస్తే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమన్నారు.చదువుకున్న యువత,చదువు లేని యువత డ్రగ్స్ జోలికి వెళ్ళకుండా వుండాలన్నారు.ప్రభుత్వం డ్రగ్స్ కట్టడికి చర్యలు తీసుకోవాలని,వాటిని తెచ్చేవారు,తయారు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించగా విసీకే పార్టీ నాయకులు శివ ప్రసాద్,అడ్వకేట్ మీనా కుమారి,ఎస్వీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రమణారెడ్డి,ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ నాయకురాలు స్వర్ణకుమారి,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్,కాంగ్రెస్ మహిళా సమాఖ్య నాయకులు ఈశ్వరమ్మ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్,మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి భార్గవి తదితర నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.






## మెగా కాంట్రాక్టర్ల సమావేశం..

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగులో శనివారం నిర్వహించిన మెగా కాంట్రాక్టర్ల సమావేశంలో 130 మంది కాంట్రాక్టర్లు మరియు మేసన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు అదానీ సిమెంట్, అంబుజా కవాచ్ వాటర్ రిపెల్లెంట్ లైవ్ డెమో కూడా అందజేశారు. క్విజ్ పోటీ, ఆటలతో పాటు అదానీ సిమెంట్ పరిశ్రమ గురించి క్లుప్తంగా వివరించారు. అదానీ గ్రూపులు మరియు వారి సామాజిక కార్యకలాపాలు ప్రజలకు మేలు చేస్తాయని తెలిపారు. కాంట్రాక్టర్ల బీమా పథకాలు, ధన వర్ష లక్కీ డ్రా, సిఈఓ క్లబ్ మరియు ఉత్తమ కాంట్రాక్టర్లకు పాస్‌పోర్ట్ పై కూడా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ డిజి టెక్నికల్ హెడ్ ఏడుకొండలు, ఏపీ బ్రాండింగ్ అరుణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ శనగ, కంది కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏపీ మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఎకరాకు 10 క్వింటాలు రోజుకు ఒక రైతుకు ప్రతి రోజు 40 క్వింటాలు గవర్నమెంట్ కొనుగోలు చేస్తుందని తెలిపారు. దిగుబడికి తగ్గట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం క్వింటా శనగకు 5875, మినుములకు 7800, కందికి 8000, పెసలకు 8768 రూపాయలు ప్రకటించిందని వివరించారు. ప్రొద్దుటూరు, రాజుపాలెం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, ఏపీ మార్క్ ఫెడ్ కడప జిల్లా ఎండి పరిమళ జ్యోతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, ఏడి అనిత, ఏఓలు వరహరి, శివరామకృష్ణారెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, కె. సి. కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రత్నరాజు, శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రొద్దుటూరు, రాజుపాలెం రైతులు పాల్గొన్నారు.

### రాయలసీమలో బ్రిటిషు వారిని ఎదిరించిన

# పాళెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### నేడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ళ ముందే, బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. 1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరిలో ఆయన మరణంతో ముగిసింది. రాయలసీమలో రాయలకాలం నుండి పాలెగాళ్ళు ప్రముఖమైన స్థానిక నాయకులుగా ఉండేవారు. అట్లాంటి వారిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకడు. కంపెనీ దొరతనాన్ని ఎదిరించి వీరమరణం పొందాడు.

### ప్రారంభ చరిత్ర

18వ శతాబ్దపు తొలిదినాల్లో రాయలసీమలో పాలెగాళ్ళ వ్యవస్థ ఉండేది.కడప జిల్లాలోనే 80 మంది పాలెగాళు ళ్ళండేవారు. నిజాము నవాబు రాయలసీమ ప్రాంతాలను బ్రిటిషు వారికి అప్పగించడంతో పాలెగాళ్ళు బ్రిటిషు ప్రభుత్వం అధికారంలోకి వచ్చారు. బ్రిటిషు ప్రభుత్వం వారి ఆస్తులు, మాన్యాలపై కన్నేసి, వాటిని ఆక్రమించుకునే ఉద్దేశంతో, వారి అధికారాలకు కోత విధిస్తూ పాలెగాళ్ళ వ్యవస్థను రద్దుచేసి, వారికి నెలవారీ భరణాల ఏర్పాటు చేసింది. ఉయ్యాలవాడ గ్రామం ఇప్పటి కర్నూలు జిల్లాలో ఉంది. ఉయ్యాలవాడకు పాలెగాడుగా నరసింహారెడ్డి తండ్రి పెదమల్లారెడ్డి ఉండేవాడు. నరసింహారెడ్డి తాతగారు, నొస్సం జమీదారు చెంచుమల్ల జయరామిరెడ్డి నిస్సంతు కావడంతో నరసింహారెడ్డిని దత్తత తీసుకున్నాడు. తండ్రి తరపున నెలకు 11 రూపాయల, 10 అణాల, 8 పైసలు భరణంగా వచ్చేది. అయితే తాతగారైన, జయరామిరెడ్డి నిస్సంతుగా మరణించాడనే నెపంతో అతనికి ఇస్తూ వచ్చిన భరణాన్ని మరణంతో రద్దుచేసింది బ్రిటిషు ప్రభుత్వం. నరసింహారెడ్డి కర్నూలు జిల్లాలోని రూపనగుడి గ్రామములో జన్మించి, ఉయ్యాలవాడలో పెరిగి పెద్దవాడయ్యాడని జానపద వీరగాథల వలన తెలుస్తుంది. ఇతను కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి జిల్లాలలో 66 గ్రామాలకు అధిపతి. రూపనగుడి, ఉయ్యాలవాడ, ఉప్పులూరు, గుళ్లదుర్తి, కొత్తకోట మొదలైన గ్రామాలలో ఇతను నిర్మించిన కోటలు, నగరులు ఈనాటికీ ఉన్నాయి. నరసింహారెడ్డి తల్లి నీలమ్మ ఉయ్యాలవాడ నగరికాపు పెదమల్లారెడ్డి రెండవ భార్య. ఈమె నొస్సం జమీందారు చెంచుమల్ల జయరామిరెడ్డి చిన్న కుమార్తె. నరసింహారెడ్డికి ముగ్గురు భార్యలు. మొదటి భార్య సిద్దమ్మ వలన కొడుకు దొరసుబ్బయ్య జన్మించాడు. రెండవ భార్య పేరమ్మ వలన ఒక కుమార్తె, మూడవ భార్య ఓబులమ్మ వలన ఇద్దరు కుమారులు జన్మించారు. నరసింహారెడ్డి దగ్గర ఓబళాచార్యుడు అనే ఆస్థానకవి ఉండేవాడు. కర్నూలు ప్రాంతంలో ప్రసిద్ధికెక్కిన కృష్టిపాటి వేంకటకవికవితో ఓబళాచార్యునికి నశ్యం పై సంభాషణాత్మకంగా జరిగిన రెండు పద్యాలను వేటూరి ప్రభాకరశాస్త్రి తమ చాటుపద్యమణిమంజరిలో ప్రస్తావించాడు. ఒకానొక సమయంలో వెంకటసుబ్బయ్య కవి నరసింహారెడ్డి ఆస్థానానికి రాగా, రెడ్డి అతనిని సత్కరించి, కావ్యగానం ఒనర్చవలసిందిగా ప్రార్థించాడు.



### తిరుగుబాటు ప్రారంభం

1846 జూన్‌లో నరసింహారెడ్డి తన నెలసరి భరణం కొరకు అనుచరుణ్ణి కోయిలకుంట్ల ఖజానాకు పంపగా, అక్కడి తహసిల్దార్, ఆ వ్యక్తిని తిట్టి, నరసింహారెడ్డి వస్తేనే ఇస్తాను పొమ్మనడంతో రెడ్డి తిరుగుబాటు మొదలైంది. నరసింహారెడ్డి తాతయ్య జయరామిరెడ్డి కాలములోనే అనగా సా.శ.1800 లోనే అంగ్లేయులు నొస్సం సంస్థానమును లోబరుచొకొని, ఈ రాజవంశానికి నెలకు 11 రూపాయలు భరణం ఏర్పాటు చేసారు. సా.శ. 1845 వరకు ఈ భరణం నరసింహారెడ్డికి చెల్లించడం జరిగింది. ఆసంవత్సరం నరసింహారెడ్డి తనకు రావలసిన భరణం కొరకై కోయిలకుంట్ల తహసిల్దారుకు తన భటునుని (కొందరు భటునుని కాక తన కొడుకు దొరసుబ్బయ్యను పంపాడని చెబుతారు) పంపాడు. ఆ తహసిల్దారు అది ఇవ్వకుండా నరసింహారెడ్డి పై దుర్భాషలాడాడు. ఆ భటుడు ఉయ్యాలవాడకు పోయి జరిగిన విషయం తెలిపాడు. అది విన్న నరసింహారెడ్డి అటువంటి అవమానం భరించటం కంటే చావే మేలు అని తలిచాడు. అదే భటునితో నేనే వస్తానని తహసిల్దారుకు కబురు పంపాడు. మాన్యాలు పోగొట్టుకున్న ఇతర కట్టుబడి దారులు రెడ్డి నాయకత్వంలో చేరారు. వనపర్తి, మునగాల, జటప్రోలు, పెనుగొండ, అవుకు జమీందార్లు, హైదరాబాదుకు చెందిన సలాం ఖాన్, కర్నూలుకు చెందిన పాపాఖాన్, కొందరు బోయలు, చెంచులు కూడా నరసింహారెడ్డితో చేరినవారిలో ఉన్నారు. 1846 జూలై 10 న రెడ్డి 500 మంది బోయసైన్యమును తీసుకొని, పట్టపగలు కోయిలకుంట్ల పట్టణముపై దండెత్తాడు. తహసీల్దారుని పట్టి, తలను నరికి, ధనాగారములో ఉన్న బొదెలవాడు హరిసింగును చంపి, దానిని దోచుకొని, కచ్చేరీ అంతటినీ దగ్ధం చేసి తహసిల్దారు శిరస్సును, హర్సింగు శిరస్సును తెచ్చి నొస్సం దగ్గరనున్న నయనాలప్ప కొండలో గల ఒక శివాలయం గుహలో దాచాడు. కడపలో ఉన్న కలెక్టరకు, పోలీసు సూపరిండెంటుకు ఈ హత్యా విషయం తెలిసి, అన్వేషణ ప్రారంభించారు. వారు రెడ్డిని ప్రశ్నించగా రెడ్డి తనకేమీ తెలియదని తెలుపగా, బహుశ ఔకరాజగు నంద్యాల నారాయణరాజును, వారి బంధువు నంద్యాల వెంకటరమణరాజును బంధించి కారాగారములో ఉంచారు. అపరాధ పరిశోధకులు తరువాత శివాలయములో ఉన్న శిరస్సులను కొనుగొన్నారు. రెడ్డి గారి అనుచరులగు గోసాయి వెంకన్న, ఒడ్డె ఓబన్న అనువారిని బంధించి నిజానిజాలను తేల్చారు. బ్రిటిషు ప్రభుత్వం రెడ్డిని పట్టుకోవడానికి సైన్యాన్ని దింపింది. కెప్టెన్ నాట్, కెప్టెన్ వాట్సన్‌ల నాయకత్వాల్లో వచ్చిన దళాలు రెడ్డిని పట్టుకోలేక వెనుదిరిగాయి. రెడ్డిని పట్టి ఇచ్చినవారికి వేయిరూపాయల బహుమానాన్ని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించింది. అటుపై, నరసింహారెడ్డి వేల కొలది సైన్యములను సమకూర్చుకొని గిద్దలూరు దగ్గర వాట్సన్‌తో ఘోర యుద్ధం చేసాడు. సైన్యాన్నంతటినీ నష్టపోయిన రెడ్డి, నల్లమల కొండలలోనికి తప్పించుకొని పారిపోయాడు. ఆంగ్లేయులు ఆతనిని కనిపెట్టటానికి ప్రయత్నాలు చేశారు, కాని ఫలించలేదు. తరువాత జూలై 23న మరలా కెప్టెన్ వాట్సన్ నాయకత్వంలో వచ్చి గిద్దలూరు వద్ద విడిది చేసి ఉండగా, అర్ధరాత్రి రెడ్డి, తన సైన్యంతో విరుచుకుపడి బ్రిటిషు సైన్యాన్ని పారద్రోలాడు. నరసింహారెడ్డి కుటుంబాన్ని పట్టుకుని కడపలో ఖైదుచేసింది ప్రభుత్వం. వారిని విడిపించు కునేందుకు కడప చేరాడు రెడ్డి. 1846 అక్టోబర్ 6న నల్లమల కొండల్లోని పేరుసోమల వద్దగల జగన్నాథాల యంలో ఉన్నాడని తెలుసుకున్న కడప యాక్టింగ్ కలెక్టర్ కాక్రేన్ సైన్యంతో ముట్టడించదలచాడు. నరసింహారెడ్డి వద్ద ఒక వంటమనిషి ఉండెడెది. బ్రిటీషువారు ఆమెకు లంచమిచ్చి నరసింహారెడ్డిని పట్టుకొన్నారు. ఆవంట మనిషి నరసింహారెడ్డికి విపరీతముగా సారాయి పట్టించి ఆతని తుపాకీలో నీళ్ళు పోసి ఉంచినదట. ఆసమయములో నరసింహారెడ్డిని బంధించి కోయిలకుంట్లకు తెచ్చారు.

### వీరమరణం

నరసింహారెడ్డితో పాటు 901 మందిపై కేసు పెట్టారు. వీరిలో 412 మందిపై నేరం రుజువు కాలేదు. 273 మందిని పూచీకత్తుపై వదిలిపెట్టారు. 112 మందికి 14 నుంచి 5 ఏళ్ళ దాకా శిక్షలు పడ్డాయి. కొందరికి ద్వీపాంతర శిక్ష పడింది. వారిలో ఔకు రాజు తమ్ముడొకడు. కడప స్పెషల్ కమిషనర్ కేసు విచారణ జరిపి, నరసింహారెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమేకాక, హత్యలకు, దోపిడీలకు, పాల్పడినట్లు తీర్పు చెబుతూ, ఉరిశిక్ష విధించాడు. 1847 ఫిబ్రవరి 22న ఉదయం 7 గంటలకు జుర్రేటి వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో బహిరంగంగా ఉరితీసింది బ్రిటిషు ప్రభుత్వం. విప్లవకారులని భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను 1877 కోయిలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వ్రేలాడదీసే ఉంచారు.

## స్వచ్ఛతతోనే ఆరోగ్యం : డీఎల్‌డీవో లక్ష్మీపతి



కలికిరి మేజర్ న్యూస్: గ్రామాలు స్వచ్ఛంగా ఉన్నప్పుడే గ్రామ ప్రజలకు ఆరోగ్యం లభిస్తుందని డి ఎల్ డి ఓ లక్ష్మీపతి అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కలికిరి బండకాడపల్లిలో స్వచ్ఛరథం వాహనాన్ని డి ఎల్ డి ఓ లక్ష్మీపతి, డిపిఓ రాధమ్మ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం తో తడి పొడి చెత్త వేరుగా స్వీకరించడం, ప్లాస్టిక్, ఇనుము ఇతర వ్యర్థాలను ప్రజల నుండి స్వీకరించి వాటికి తగిన తూకం వేసి తగిన ధర నిర్ణయించి అందుకు బదులుగా నిత్యావసర సరుకులు ఇవ్వడం జరుగుతుందని, స్వచ్ఛరథం మండలంలోని అన్ని పంచాయితీల పరిధిలోని గ్రామాలలో తిరిగి చెత్త సేకరణ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిద్ధార్థ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ అధికారులు పాల్గొని క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం చేసి స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కేవస్ షాబుద్దీన్, ఎంపీడీవో భానుమూర్తి రావు, తాసిల్దార్ సైద్ అహ్మద్, ఏవో హేమలత, ఏపీవో మంజుల, ఏపిఎం దేవాయాని, మేడికుర్తి పిహెచ్ సి వైద్యులు కావ్యగంధ, అంగనవాడి కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామిరెడ్డి ధ్వజారెడ్డికి నూతన పదవి వరించినందుకు గజమాలతో సన్మానం



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డికి నూతనంగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా నియమితమైన సందర్భంగా శనివారం సాయంత్రం స్థానిక మండలంలోని ఉప్పరపల్లి సర్పంచ్ చెంగల్ రెడ్డి , అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో శాలువా కప్పి గజమాల వేసి సన్మానించిన అనంతరం ఉప్పరపల్లి సర్పంచ్ చంగల్ రెడ్డి, పవన్ , ఉప్పరపల్లి అభిమాన యువత ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి సర్పంచ్ తో పాటు దొంతి రెడ్డి రాజారెడ్డి సీనియర్ నాయకులు, పలువురు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డికి శుభాకాంక్షలు తెలపడానికి భారీ స్థాయిలో తరలివచ్చారు.

## మన గ్రోమోర్ శాస్త్రవేత్తచే రైతుకు అవగాహన సదస్సు

కలికిరి మేజర్ న్యూస్: కలికిరి మండలం కలికిరి పట్టణంలోని మార్కెట్ యార్డు నందు శనివారం మన గ్రోమోర్ వారు శాస్త్రవేత్త డాక్టర్ చక్రధర్ చే రైతు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పంటలలో సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత నేల ఆరోగ్యం గురించి వివరించారు. అలాగే బొప్పాయి , టమాటా పంటల్లో వచ్చే చీడపీడల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ ఏరియా మేనేజర్లు రాజేష్, తిరుపతయ్య , స్థానిక గ్రోమోర్ మేనేజర్ భాను, గ్రోమోర్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రైతుల అభివృద్దే కెవికె ప్రధాన లక్ష్యం

### ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సహసంచాలకులు డాక్టర్ సుమతి

కలికిరి మేజర్ న్యూస్: కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరిలో 14వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం శనివారం, కలికిరి కెవికే లో తిరుపతి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి. సుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవికే లో ఉన్నటువంటి డెమో యూనిట్లయిన బ్లాక్ సోల్జర్ పై, వానపాముల ఎరువుల ఉత్పత్తి, పుట్టగొడుగుల పెంపకం, అజొల్లా పెంపకం, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం లాంటి యూనిట్లను రైతులతో కలిసి సందర్శించి రైతులకు అనువైనటువంటి యూనిట్లు కెవికె సహకారంతో వారు స్థాపించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ సహవిస్తరణ సంచాలకులు డాక్టర్ వి.విశాలాక్ష్మి మాట్లాడుతూ కెవికె రైతులకు పండు ఈగ నివారణకు తక్కువ ఖర్చుతో ట్రాపింగ్ బుట్టలు తయారుచేసి అందజేయాలని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెరుగుతుంది కాబట్టి కెవికె ద్వారా ఉద్యాన పంటల్లో నాణ్యమైన నారు, అంటు మొక్కలు మరియు సాంకేతికతను ఎక్కువగా తెలియజేయాలని తెలిపారు. డాక్టర్ కె. మంజుల, సమన్వయకర్త 2025-26 వ సంవత్సరంలో కెవికె చేపట్టినటువంటి వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, రైతులు మన జిల్లాలో ముఖ్యంగా పండించే వరి, వేరుశనగ, బొప్పాయి, టమోటో, మామిడి మొదలగు పంటలలో గమనించిన ముఖ్యమైన సమస్యలు మరియు వాటి నివారణ మార్గాలు తెలిపారు. ముఖ్యంగా తీవ్ర సమస్యలైన అడవిపందులు, నెమళ్లు, కోతులు, నత్తలు, వేరుకుళ్లలు, పార్టీనియం కలుపు మొక్క, వైరస్ తెగుళ్ళ, పశుగ్రాస కొరత మీద సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. వరిలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల పైన కరపత్రం విడుదల చేశారు. కెవికె శాస్త్రవేత్తలు 2025-26 వ సంవత్సరంలో చేసిన క్షేత్ర ప్రదర్శనలు ప్రథమ శ్రేణి ప్రదర్శనల ఫలితాలు వివరించారు. రైతులతో పాడీ పశువుల్లో ఎదుర్కొన్నటువంటి సమస్యలు మరియు వాటికి పరిష్కారాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శివన్నారాయణ రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్నటువంటి పథకాల గురించి తెలిపారు.



డాక్టర్ ఎస్.ఖలీముల్లా, ప్రధాన శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి వారు చిరుధాన్యాల ప్రాసెసింగ్ మరియు వాటి పోషక విలువల గురించి వివరించారు. డాక్టర్ కె.వి. నాగ మాధురి, ప్రధాన శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి వారు భూసార పరీక్ష ప్రాముఖ్యత మరియు పంటలకు అందించాల్సిన పోషకాలు వాటి లభ్యత గురించి తెలిపారు. అదేవిదంగా చిత్తూరు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఏపీఎంఐపి పి.ఫజులిన్నిసా బేగం, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల శాఖ, చిత్తూరు వారు పాల్గొని రైతులకు సూక్ష్మ నీటి పారుదలలో అందిస్తున్నటువంటి రాయితీ పథకాల గురించి విపులంగా వివరించారు. డాక్టర్ గిరినాథ్ రెడ్డి (వెటర్నరీ డాక్టర్) పశువుల్లో అందించాల్సిన సమీకృత దాణా గురించి , పశువైద్య శాఖ అందిస్తున్నటువంటి పథకాల గురించి తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రజ్ఞులు అధికారులు , అభ్యుదయ రైతులు 2026- 27 సంవత్సరానికి గాను కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి చర్చించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి డాక్టర్ పి. రామకృష్ణరాజు, ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలని ప్రిన్సిపల్ డాక్టర్ స్వరాజ్ లక్ష్మి , అధ్యాపకులైన రామంజులు రెడ్డి, శాంతా కుమారి, జిల్లా నుంచి వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన 35 మంది అభ్యుదయ రైతులు ,కెవికె సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభించిన అధికారులు నాయకులు..

ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి కార్యక్రమం స్వచ్ఛ రథం నూతన వాహనం ప్రారంభంలో ఎంపీడీఓ హరి నారాయణ మరియు తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, టీడీపీ నాయకులు అధికారులు కలిసి పచ్చ జెండా ఊపి స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రతి నెల మూడో శనివారం అందుబాటులో ఉండేలా రాష్ట్రమంతా ప్రారంభించింది. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.వి.రమణ, వెంకటస్వామి, రెడ్డప్ప, సోము, షోరూం సూరి, విజయ్ కుమార్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## అవినీతి అధికారులు ఎంఈఓ 1పై విచారణ చేపట్టాలి..

### -ఆర్ఎస్‌యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్ డిమాండ్..




కడప మేజర్ న్యూస్ : కడప నగరంలోని ప్లే స్కూల్స్ దగ్గర విద్యాశాఖ అధికారులు డబ్బులు వసూలు చేసి వాళ్ళు రక్షించే ప్రయత్నం చేస్తున్నారని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యం లో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట శనివారం నాడు ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా అనంతరం ఏడి అనిల్ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తూ ప్లే స్కూల్ ల పేరుతో అనుమతులు లేకుండా సరే. పాఠశాల నిర్వహిస్తూ వీధి వీధికి ప్లే స్కూల్లు ఉన్నాయని ఏ ఒక్క ప్లే స్కూల్ లకు అనుమతులు లేనప్పటికీ ప్లే స్కూల్ యాజమాన్యం దగ్గర ఎంఈఓ 1 డబ్బులు వసూలు చేసుకున్నాడని ఆరోపణ బలంగా ఉందన్నారు. కొంతమందిని సీఆర్పీలను పెట్టుకొని అక్రమ వసూళ్లు చేయడం సరికాదని వారన్నారు. ఇటీవల రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోపరేటివ్ కాలనీలోని వండర్ క్లబ్ ప్లే స్కూల్ గుర్తింపు లేకుండా అక్రమ అడ్మిషన్లు అడ్డుకోవడంతో. ఎంఈఓ కార్యాలయం దగ్గర ధర్నా అనంతరం ఎంఈఓ 1 వినతిపత్రం ఇచ్చినా కూడా ఇంతవరకు పట్టించుకోకలేదని మాకు సంబంధం లేదనే విధంగా చెప్పడం చాలా బాధాకరమన్నారు. ప్లే స్కూల్ ఎంఈఓ సంబంధం లేకపోతే ఇంకెవరికి సంబంధం అని రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్ తెలిపారు. కావున వెంటనే వారి పైన విచారం జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే ఆర్జెడి కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారి హెచ్చరికలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య, నగర అధ్యక్షుడు రాఘవ, కార్యదర్శి జశ్వంత్, ఉపాధ్యక్షుడు భాష తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లిపులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించిన పులివెందుల నగర అధ్యక్షుడు బోనాల ఖాదర్ వల్లీ, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా,లి ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేకు కటింగ్ చేసి,వృద్దులకు అన్నదానం నిర్వహించి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.వీరు మాట్లాడుతు ధృవ కుమార్ రెడ్డి గారు నిండు నూరేళ్లు ఆయురు ఆరోగ్యాలతో షర్మిలక్క ధీవెనలతో ,జ్యోతక్క ఆశీసులతో ,తులసి రెడ్డి గారి ప్రేమతో ,మా అందరి ప్రేమ అనురాగలు కలవేశుకోని ఇంకా మశీచి ఉన్నత పథవులను అవరోహించాలనీ ఆ దేవుణ్ణి కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమం లో పట్టణ ఉపాధ్యక్షుడు చంద్రబాబు, ప్రబావతి, బాగయలక్ష్మి,శిరీష, సాయి,బాషా, సందీప్,రమేష్ తదితరులు పాల్గొనరు.

## ఉపాధ్యాయులారా సమస్యల సాధనకు సమరశంఖాన్ని పూరించండి

### – ఎస్టియు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ గోశెట్టి రామమోహన్



మైదుకూరు మేజర్ న్యూస్ : పిఆర్సి , పెండింగ్ లో ఉన్న నాలుగు డి.ఎ ల సాధన కోసం, మధ్యంతర భృతి 30 శాతం అమలు కోసం ఫిబ్రవరి 25 వ తేదీన ఎస్టియు ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయిని ఉపాద్యాయులు సమర శంఖం పురించాలని ఎస్టియు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ గోశెట్టి రామమోహన్ కోరారు. శనివారం సాయంత్రం కాంప్లెక్స్ సమావేశానంతరం ఉపాధ్యాయిని ఉపాద్యాయులతో ఆయన మాట్లాడుతూ జూలై 2023 నుండి అమలు చేయాల్సిన పిఆర్సి ని ఇంతవరకు అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బకాయిలు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా చెల్లించలేదని అన్నారు. అహర్నిశలు సేవలందించిన రిటైర్డు ఉద్యోగులకు పదవీ విరమణ చెందిన మరుసటి రోజునుండే అన్ని రకాల ఆర్థిక బకాయిలు చెల్లించాలని తద్వారా వారి కుటుంబ మనుగడ కోసం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టిఇటి పై సరైన నిర్ణయం తీసుకొని ఇన్ సర్వీసు ఉపాద్యాయులకు మనోవేదన లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ రెడ్డి, దరిశా శ్రీనివాసులు, రాధా నరసింహరాజు, సాధిక్, ఆనంద రావు, సురేంద్ర నాయక్, విజయుడు, స్వర్ణలత, మాధవీ లత, భారతి, స్వర్ణ, లక్ష్మి, రమాదేవి, పద్మజ, ధనలక్ష్మి, సునీత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య

### ఒకటో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

అట్లూరు, మేజర్ న్యూస్:తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని తాపత్రయ పడుతుంటారు కానీ ప్రస్తుత రోజుల్లో ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులు తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో తల్లిదండ్రుల ఆశలను నిజం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు కేటాయించాలని వారికి ఉచిత విద్యను అందించేందుకు నోటిఫికేషన్ జారీ చేసిందని అట్లూరు మండల ఎంఈఓ విలియం రాజు ఒక ప్రకటనలో తెలిపారు 2026 - 27 విద్యా సంవత్సరానికి

ఒకటో తరగతి ప్రవేశాలకు ఈనెల 20 నుంచి మార్చి 10 వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు దరఖాస్తు చేసుకునేందుకు తమ పిల్లలకు ఐదేళ్లు నిండి ఉండాలని బర్త్ సర్టిఫికేట్, ఆధార్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డు, జాబ్ కార్డ్, విద్యుత్ బిల్లు, బర్త్ సర్టిఫికెట్లతో ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు.

## రాయలసీమ జిల్లాల నీటి అవసరాలు – రాయలసీమ ఎత్తిపోతల పథకం అవశ్యకతపై జరిగే ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయండి : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

మైదుకూరు మేజర్ న్యూస్: రాయలసీమ జిల్లాల నీటి అవసరాలు – రాయలసీమ ఎత్తిపోతల పథకం అవశ్యకత, రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి పై మార్చి 1 న మైదుకూరులో జరుగు ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయాలని శనివారం స్థానిక మైదుకూరు లో జరిగిన కరపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపించిన ఘనత తనదంటూ చేసిన ప్రకటనపై చంద్రబాబు నాయుడు స్పందించకపోగా, స్పందించిన పక్షాలపై కేవలం 20టియంసిల కోసం ఇంత తాపాత్రయమా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించడం, నీటిపారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు లాంటి వారు రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదంటూ వెల్లడించడం, కూటమిలో బాగస్వామ్యమయిన బిజెపి, జనసేన పార్టీలు మౌనం పాటించడాన్ని బట్టి నిత్య కరువులతో తల్లడిల్లుతూ కరువు, వలసలు, ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ రైతాంగం పట్ల కూటిమి ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతున్నది. ఇలాంటి ప్రకటనలు ఇతర ప్రాంతాలపై చేస్తే ఎలా ఉండేదో ఈపాటికి పాలక ప్రభుత్వాల పీటల కదిలేవిదంగా పోరాటాలు చేసేవారు కానీ హక్కులు, అవకాశాలను త్యాగం చేయడానికి అలవాటు పడ్డ రాయలసీమ ప్రజానీకం ప్రతిఘటించలేదని చివరికి సీమ ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన నేతలు సైతం రాయలసీమ ఎత్తిపోతల పథకం అవసరం లేదని ప్రకటించడం



దుర్మార్గం. తర తరాలుగా దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమ నీటి అవసరాలకోసం గొంతెత్తి ప్రశ్నించకపోతే బావితరాలు క్షమించవన్నారు . తుంగబద్రలో లోలెవెల్, హైలెవెల్ కెనాల్ ఆధునీకరణకు నోచుకోక ఆయకట్టుకు నీరందడంలేదు. ఈనేపథ్యంలో నికర జలాలను పూర్తిగా వినియోగించుకోలేక, ప్రాజక్టులకు నికర జలాలు సాధించుకోలేక కనీసం 4 సం॥లకు ఒక మారు సముద్రంపాలయ్యే వరదలను అన్నా ఒడిసి పట్టుకుని గొంతెండిపోతున్న సీమ ప్రజల దాహార్తిని తీర్చే రాయలసీమ ఎత్తిపోతలపథకం, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ సామర్థ్యం పెంపు, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం భావితరాల భవిష్యత్తు కోసం మైదుకూరు లో జరుగు సదస్సు కు రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాల వారు, సిపిఐ రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, పి శ్రీరాములు, ఏ వి శివరామ్, షావల్లి, బి వి సీను, సుబ్బరాయుడు, పీరయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి పట్ల వైసీపీ నేతల ప్రవర్తన దైవద్రోహం

### – రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు విమర్శలు

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ శాసనమండలిలో వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు మరియు టీటీడీ మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,జనసేన రాయలసీమ కో – కన్వీనర్ రామదాస్ చౌదరి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మదనపల్లిలోని పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శాసనమండలిలో శ్రీవారి చిత్రపటాలను రాజకీయ నిరసనలకు వాడటం అత్యంత బాధాకరమన్నారు.కాళ్లకు బూట్లు వేసుకుని స్వామివారి ఫోటోలు పట్టుకోవడం హిందూ సమాజాన్ని అవమానించడమేనన్నారు.?మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ నేతలు ఇంతటి నీచానికి ఒడిగట్టారని ఆరోపించారు.మీరు అసలు వెంకటేశ్వర స్వామి భక్తులేనా అని ఆయన ప్రశ్నించారుకల్తీ లడ్డూ వివాదం,టీటీడీలో అన్యమతస్థుల నియామకం వంటి చర్యలతో వైసీపీ మొదటి నుంచి హిందూ ధర్మంపై,తిరుమల పవిత్రతపై దాడి చేస్తూనే ఉందని మండిపడ్డారు.తప్పు చేసిన సభ్యులను సస్పెండ్ చేయకుండా సభను వాయిదా వేయడం దురదృష్టకరమని,భక్తుల మనోభావాలను పదేపదే



దెబ్బతీస్తున్న వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.?రాజకీయ లబ్ధి కోసం దైవాన్ని ఆయుధంగా వాడుకోవడం మహా పాపమని,ఇలాంటి చర్యలను భక్తులు ఎప్పటికీ క్షమించరని సుగవాసి ప్రసాద్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అండ్ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,యల్లంపల్లి ప్రశాంత్,సూదిళ్ల సుధాకర్, పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తలారి రాధమ్మ,గిరీష్ కుమార్,రాయల్ గణి టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### – ఎంపిడీవో శ్రీధర్ రావు,టిడిపి నేత జిట్టా వెంకటరమణ సూచనలు

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ రావు,టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణలు కోరారు.స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన స్వచ్ఛరథం కార్యక్రమం పెద్దమండ్యం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వారు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ రథం వచ్చినప్పుడు చెత్తను ఇస్తే అందుకు తగ్గట్టుగా నిత్యావసర వస్తువులు అందిస్తామన్నారు.ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు.గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యనికి ప్రజల సహకరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు విధానాలతో రాయలసీమ రైతులకు తీవ్ర అన్యాయం

## – మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శలు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : సీఎం చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ను నిలిపివేయడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించే దిశగా వైఎస్సార్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన పోరాట కార్యక్రమాలపై రాయచోటి వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకులతో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ పత్రిక సమావేశానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,కడప మేయర్ సురేష్ బాబు,తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి,ఆర్.రమేష్ రెడ్డి మరియు మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాయలసీమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్సీపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగం పట్ల చంద్రబాబు నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా విమర్శించారు.రాయలసీమతోపాటు నెల్లూరు జిల్లాలకు పోతిరెడ్డిపాడు ప్రాణవాయువు లాంటిదని,ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం ద్వారా మొత్తం రాష్ట్రానికే అన్యాయం జరుగుతుందన్నారు.రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయకపోతే రాబోయే రోజుల్లో మరింత ఉద్ధృతంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# సాంకేతికతతో వ్యవసాయానికి నూతన దిశ

## స్మార్ట్ అగ్రికల్చర్ వర్క్‌షాప్ ఘనంగా ముగింపు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : కడప నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ కే ఎస్ ఆర్ ఎమ్ లో ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ ఎన్ ఆర్ ఎఫ్ ప్రాయోజిత ఒక వారపు జాతీయ వర్క్‌షాప్ ఘనంగా ముగిసింది. "అగ్రికల్చర్ సెన్సార్ మరియు వైర్లెస్ ప్రోటోకాల్స్ & యూజర్ ఇంటర్‌ఫేస్ ఫర్ స్మార్ట్ అగ్రికల్చర్" అనే అంశంపై ఫిబ్రవరి 16 నుంచి 20, 2026 వరకు ఈ వర్క్‌షాప్ నిర్వహించబడింది.వాలెడిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సెన్సార్ టెక్నాలజీ, డేటా ఆధారిత నిర్ణయాలు, ప్రిసిషన్ ఫార్మింగ్ అవసరాన్ని వివరించారు. సాంకేతికతను రైతులకు చేరవేయడంలో యువ ఇంజినీర్ల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.ప్రత్యేక వనరుల వ్యక్తిగా పాల్గొన్న మధు వడ్లమని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వ్యవసాయ పరిష్కారాలు, ఐఓటీ వ్యవస్థలు, క్లౌడ్ డేటా అనలిటిక్స్ వంటి అంశాలపై విశదీకరించారు. స్మార్ట్ అగ్రికల్చర్ కోసం యూజర్-ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ రూపకల్పనపై ప్రాయోగిక మార్గదర్శకాలు అందించారు. దేశవ్యాప్తంగా వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరై సాంకేతిక అవగాహన పెంపొందించుకున్నారు. హ్యాండ్స్-ఆన్ సెషన్లు, మోడల్ డెమోన్స్ట్రేషన్లు, ఇంటరాక్టివ్ చర్చలు వర్క్‌షాప్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కార్యక్రమం ముగింపులో కాలేజ్ ఐ క్యూ ఏ సి డీన్ డాక్టర్ విజయ్ కిషోర్ పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా స్మార్ట్ వ్యవసాయ రంగంలో పరిశోధనాభిలాష, ఆవిష్కరణాత్మక ఆలోచనలకు బాటలు వేసినట్లు నిర్వాహకులు తెలిపారు.వర్క్‌షాప్ కోఆర్డినేటర్లు డాక్టర్ సీ. వెంకట సుధాకర్ మరియు ఎస్. జబీన్ కళాశాల మేనేజ్‌మెంట్, విభాగ సిబ్బంది, అలాగే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సి ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. వెంకట నారాయణ, కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చైతన్య సంస్థలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : చైతన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపి ఆనంద్,కోశాధికారి పట్నం గిరిజమ్మాల్,పరిపాలన అధికారి డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ఏ.కవిత రాణి మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు మా తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి తెలుగు ఔనత్యాన్ని గొప్పతనాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమ ఉపన్యాసాలతో మాతృభాష గొప్పతనాన్ని పిల్లలకు వివరించారు.పిల్లలు మాతృభాష గొప్పతనం గురించి వివరిస్తూ ఉపన్యాసాలు,పాటలు మరియు సూక్తులు,వివిధ రకాల వేషధారణతో అలరించారు.ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుడైనటువంటి నారప్ప మంచి తెలుగు పాటతో అందరినీ అలరించారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ పట్నం గిరిజమ్మాల్ మాట్లాడుతూ మన మాతృభాష తెలుగు వాటి కోసం ఎంతోమంది కవులు పోరాడారు.అందులో మా తెలుగు గొప్పతనాన్ని అందరికీ తెలియజేసిన శ్రీకృష్ణదేవరాలకు గొప్పతనాన్ని వివరించారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ పరిపాలన అధికారి డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బంగ్లాదేశ్,పాకిస్తాన్ వారి మధ్య ఏర్పడిన ఉద్యమం వలన యునెస్కో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదన చేయగా వాటిని మనం ఆచరిస్తున్నామని,ప్రతి ఒక్కరూ మాతృభాషలో అనర్గళంగా సంభోదిస్తే అన్ని భాషలు ఆచరించనట్లు అవుతుందని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి ఎ.కవితా రాణి మాట్లాడుతూ భారతదేశం ఎన్నో మతాలు,జాతులకు భాషలకు ప్రాధాన్యతనిస్తూ భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటూ అన్ని మతాలని ప్రోత్సహిస్తూ ఉన్నది ఏకైక దేశం మనదే భారతదేశమన్నారు.ప్రపంచంలోనే అన్ని దేశాలలో కన్నా మన దేశంలో మాతృభాషా దినోత్సవం అన్ని భాషల వారికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రతి పాఠశాలలోనూ అంతర్జాతీయ మాతృభాష ద్వారా మన భారతదేశంలోని రెండు తెలుగు రాష్ట్రాలు మాతృభాష అయినటువంటి తెలుగు ప్రసంగించడం దాని ప్రాముఖ్యత పిల్లలకు తెలియజేయడం వలన అందరూ మాతృభాషని గౌరవించాలని కోరారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ తెలుగును మాట్లాడి తెలుగు భాషను గౌరవిద్దామని పిల్లలందరూ అందరికీ హితవు పలికారు.

# ఎర్ర చందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపండి

## – మైదుకూరు, రాజంపేట పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం




**కడప క్రైమ్ మేజర్ న్యూస్**:కడప జిల్లాలో ఎర్ర చందనం అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో మైదుకూరు, రాజంపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వేరు వేరుగా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ, స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల మహిళలు, బాలికలకు కలిగే వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే, గస్తీ ని పెంచాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగం తో వెళ్లే వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పట్ల చట్ట పరిధిలో త్వరితగతిన ఫిర్యాదులు పరిష్కరించాలని పేర్కొన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గస్తీని పెంచడంతో పాటు గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.

భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.

గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.తీవ్రమైన నేరాలు, దొంగతనాల కేసులను సమీక్షించి దర్యాప్తు త్వరితగతిన జరిగేలా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. సోషల్ మీడియా లో మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

చోరీలు జరగకుండా గస్తీ పెంచాలని, చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు.మహిళలు, బాలికలు వేధింపులకు గురయ్యే ప్రాంతాలలో మ్యాపింగ్ చేయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీట్లు నిర్వహించాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. షాపులు, లాడ్జిలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశాల్లో అడిషనల్ ఎస్.పి కె.ప్రకాష్ బాబు ,మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్ , రాజంపేట ఏ.ఎస్.పి మనోజ్ రామనాథ్ హెగ్డే, మైదుకూరు, రాజంపేట సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# సంజీవరాయస్వామి సేవలో భజన బృందం



రాజుపాళెం,మేజర్ న్యూస్: త్రేతా యుగంనాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ధ్యాన మందిరంలో శనివారం భజన సంకీర్తనలతో మారు మోగింది వెంగళాయపల్లె గ్రామానికి చెందిన గోపిరెడ్డి చౌరెడ్డి ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చిన బ్రహ్మంగారిమఠం సోమిరెడ్డి పల్లె మహిళ భజన బృందం సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి స్వామివారి సన్నిధిలో భజన సంకీర్తనలు ఆలకించడం తమ పూర్వజన్మ సుకృతం అన్నారు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ మాజీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మహిళ భజన బృందం సభ్యులకు స్వామివారి శేష వస్త్రాన్ని అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

## ఇష్టారాజ్యంతో పనులు చేస్తున్న కాంట్రాక్టర్.



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్లలోని ఆర్టిసి బస్టాండ్ సమీపాన పంట కాలువ కొరకు తవ్విన కాలువను 24 గంటలు గడవకముందే కాంట్రాక్టర్ వేశారు. కనీసం ఒక్కరోజైనా క్యూరింగ్ చేయకుండా ఆ పంట కాలువకు పోయే కాలవను కాంక్రీట్ తో నింపి ఎటువంటి కడ్డీలు వేయకుండా కాంట్రాక్టర్ నాసిరకముగా నిర్మించాడు. ఎక్కడ చూసినా క్వాలిటీ లేని డ్రైనేజీ కాలువలు నిర్మాణాలు చేపడుతున్నను అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. వాళ్లకు అందాల్సిన మామూళ్లు అందుతున్నట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకే ప్రజల బాగోగులు అధికారులకు అవసరం లేదని భావించి, వారు కుర్చీలకే పరిమితమైతున్నారు. మరి ఇవన్నీ అధికారులకు తెలియదా వాళ్ళ ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్లు క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు అధికారులు అందరూ కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని కలెక్టర్ తక్షణమే విజిట్ చేసి ప్రజలను వ్యాపారస్తులను విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యుడు ఫణి రావు తెలిపారు.

## స్వచ్ఛత ఉంటేనే స్వస్థత

### - పురపాలికను స్వచ్ఛ నగరంగా మార్చడమే తమ లక్ష్యం

### - మున్సిపల్ కమిషనర్ శేష ఫణి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :మానవాళికి తిండి నీరు ఎంత అవసరమో మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండటము అంతే ముఖ్యమని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. శనివారం పురపాలిక పరిధిలోని రాణివనం లో జీరో వేస్ట్ లీటర్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో స్థానిక ప్రజలతో మమేకమై పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పురపాలికను స్వచ్ఛమైన నగరంగా మార్చడమే తమ లక్ష్యమని ప్రతి పౌరుడు బాధ్యతగా చెత్తను రోడ్లపై వేయకుండా ఉండాలని అన్నారు.ఇంటిలోనే చెత్త ఇచ్చేటప్పుడు తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చిన పారిశుధ్య కార్మికుడికి ఇవ్వాలని తెలియజేశారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడి వేయడం ద్వారా పర్యావరణం కలుషితమవుతుందని అన్నారు. పర్యావరణాన్ని కలుషితం చేయకుండా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నిరంతరం జరిగే ఈ ప్రక్రియతోనే మనం స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకోగలమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు ఇతర సచివాలయ సిబ్బంది లతోపాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టమోటా రైతులను ఆదుకోండి

# గిట్టుబాటు ధర కల్పించండి

### - అసెంబ్లీలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి .

కలకడ మేజర్ న్యూస్ : ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో టమోట రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అతిపెద్ద టమోటా మార్కెట్, మదనపల్లి తర్వాత కలకడ, గుర్రంకొండ లో ఉందని గిట్టుబాటు ధర లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని కనీసం కిలో పది నుంచి



15 రూపాయల కనీస ధర అయినా కల్పించాలని మదనపల్లి, అనంతపూర్ కడప, చుట్టుపక్కల ప్రాంతాలలో లక్షల ఎకరాలలో టమోటా సాగు చేస్తున్నారని ప్రభుత్వానికి విన్నవించారు. కలకడలో 15 కిలోల బాక్స్ ధర ఏ వన్ గ్రేడ్ టమోటో బాక్స్ 150 రూపాయలు పలుకుతున్నది కమిషన్, గేట్, కూలి, బాక్స్ బాడుగ, దాదాపు 15 రూపాయలు కమిషన్ రూపంలోనే పోతున్నది. అలాగే టమోటా కాయలు కోయడానికి 350 నుంచి 400 రూపాయలు కూలి ఉండగా రైతు పొలం దగ్గర నుంచి మార్కెట్ కు తీసుకురావడానికి పది రూపాయల నుంచి 15 రూపాయలు బాడుగ అవుతుండగా రైతుకు 15 కేజీల బాక్స్ కి కనీసం 60 రూపాయల నుంచి 70 రూపాయలు కూడా మిగలడం లేదు అని పలు రైతులు వాపోతున్నారు. ఈ సందర్భంలో పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రైతుల పక్షాన రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులను అసెంబ్లీలో ప్రస్తావించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రైతుల పక్షాన మాట్లాడినందుకు ప్రజలు, టమోటో రైతులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.






# నోటీసులివ్వకుండా కాల్వ ఆక్రమణల తొలగింపుపై ప్రశ్నించిన కౌన్సిల్

### 34 అజెండా, 2 టేబుల్ అజెండా అంశాలలో 1 వాయిదా మిగిలినవి ఆమోదం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు లోని శ్రీరాములపేట, హోమస్పేట, పరిసర ప్రాంతాల్లో దాదాపు గత 20 రోజుల క్రితం తొలగించిన కాలువ ఆక్రమణల విషయమై మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ గౌడ్, అధికారులను కౌన్సిల్ సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని 34 అంశాలు, టేబుల్ అజెండా లోని 2 అంశాలతో సభ ప్రారంభం కాగా, అజెండా లోని 1 వాయిదా మిగిలినవి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కాగా అజెండా లోని 32వ అంశం కొర్రపాడు రోడ్డు లోని ఈద్గా వద్ద సిసి అప్రోచ్ రోడ్డు, తదితర పనుల కోసం 17.70 లక్షల అంచనా వ్యయంతో అజెండా లో చేర్చడం పట్ల వైస్ చైర్మన్ ఖాజామోహిద్దీన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముస్లిం కౌన్సిలర్లమంతా పరిశీలించి అక్కడ ఫ్లోరింగ్ లేదా రోడ్డు ఏర్పాటు విషయమై చర్చిస్తామని వివరించారు. అదేవిధంగా ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్, పార్కింగ్, మీట్, చేపల మార్కెట్ వేలం నిర్వహణ అంశాన్ని ఛైర్మన్ తెలిపినా ఇంతవరకు ఎందుకు అజెండా లో చేర్చ లేదని వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అధికారులను ప్రశ్నించగా, అధికారులు సమాధనమిస్తూ కమిషనర్ ఆ అంశంపై పరిశీలించి రానున్న కౌన్సిల్ సమావేశంలో చేర్చుతారని తెలిపారు. కౌన్సిలర్ జిలానీ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలో వున్న నేపథ్యంలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని, దీంతో పాటు షీల్డ్ ను ఎత్తే సమయంలో బ్లీచింగ్ చేయాలని కోరారు. అదేవిధంగా టూటౌన్ బైపాస్ లో టాయిలెట్స్ నిర్మాణానికి టెండర్లు ఎప్పుడు పిలుస్తారని ప్రశ్నించగా అధికారులు మరో వారంలో పిలుస్తామని తెలిపారు. కాగా కౌన్సిలర్లు ఇర్ఫాన్ బాష, గరిశపాటి లక్ష్మీదేవి మాట్లాడుతూ తమ వార్డులో కాల్వ ఆక్రమణలు తొలగించారని, కానీ అక్కడ ఏ నిర్మాణాలు చేపడతారు, ఎస్టిమేషన్ వేశారా అని ప్రశ్నించారు. కాగా అధికారులు సమాధానమిస్తూ ఇది కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, సంబంధిత అధికారుల నిర్ణయమని, ఈ విషయమై సోమవారం కమిషనర్ సమాధనమిస్తారని వివరించారు. తమ సర్వేయర్ సర్వే చేసే తొలగించారని, ప్రజల అంగీకారంతో తొలగించామని తెలిపారు. వైస్ చైర్మన్ ఖాజామోహిద్దీన్ ప్రజలు అంగీకరించిన నేపథ్యంలో నిరసన ఎందుకు తెలుపుతారని ప్రశ్నించారు. వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సోమవారం కమిషనర్ ద్వారా ఎస్టిమేషన్ వేయించి చైర్మన్ ఛాంబర్ కు చేర్చుతామని స్పష్టం చేశారు.

# ఆర్టీసీ బస్సులో 15 తులాల బంగారు మిస్సింగ్



కమలాపురం మేజర్ న్యూస్ : మహిళ నుంచి బంగారు ఆభరణాలు మాయంపై పలువు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాజీపేట మండలం త్రిపుర వరముకు చెందిన మీగడ శ్రీదేవి తన భర్త, పిల్లలతో కలిసి కొంతకాలముగా కడపలో నివాసం ఉంటున్నారు. శనివారము స్వగ్రామంలో బంధువుల ఇంట్లో శుభకార్యములో పాల్గొని సాయంత్రం బంధువుల కారులో కమలాపురం క్రాస్ రోడ్డుకు చేరింది. అంతలో కడపకు వెళ్లే ఆర్టీసీ బస్సు రావడంతో ఎక్కింది. సుమారు 200 మీటర్లు వెళ్ళగానే బస్సు కండక్టర్ టిక్కెట్టు అడగడంతో ఆధార్ కార్డు తీసేందుకు హ్యాండ్ బ్యాగ్ లో చేయి పెట్టింది. అందులో ఉన్న బంగారు ఆభరణాల పెట్టే కనబడక పోయే సరికి కంగారుతో బస్సు దిగింది. అక్కడ ఉన్న వారిని నా బంగారు అభరణాల పెట్ట కనపడలేదని అందులో సుమారు 15 తులాల బంగారం ఉందని అడగడంతో వారు బస్సులోనే ఎవరైనా దొంగలించి ఉంటారని ఓ వ్యక్తి ఆమెను ద్విచక్ర వాహనములో ఎక్కించుకొని పాపాగ్ని నగర్ వద్ద వెళుతున్న బస్సును క్రాస్ చేసి ఆపి బస్సును ఎక్కించారు. చేసేది లేక కండక్టర్ బస్సు నుంచి ఎవరిని దిగనీకుండా వల్లూరు పోలీస్ స్టేషన్ కు చేర్చారు. అక్కడున్న పోలీసులు మా పరిధిలో జరగలేదని తిరిగి కమలాపురం పోలీస్ స్టేషన్ కు బస్సును పంపారు. స్థానిక పోలీసులు ప్రయాణికులు ఒక్కొక్కరిని బస్సులో నుంచి దింపి స్టేషన్ లోని ఓ గదిలో వారిని, బ్యాగులను తనిఖీ చేశారు. ఎవరి వద్ద ఆమెకు చెందిన అభరణాలు లేకపోవడంతో వారందరి పేర్లు, చరవాణిల సంఖ్య రాసుకొని తిరిగి బస్సులో పంపారు. శుభకార్యములోనే ఎక్కడో అభరణాల పెట్టె అక్కడే వదిలేసి ఉండటమా లేదా ఎవరైనా అపహరించి ఉండటమా ఉంటుందని పోలీసులు, ప్రయాణికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శుభకార్యం అయిపోగానే నా హ్యాండ్ బ్యాగ్ లో ఆభరణాలను చిన్న పెట్టెలో పెట్టుకున్నానని ఎవరో దొంగలించారని బాధితురాలు శ్రీదేవి వాపోయారు. ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ బస్సులో చివరగా ఎక్కానని, నా వెనుక ఇద్దరు మాత్రమే ఉన్నారని, లోపలకు కూడా వెళ్లకుండా కండక్టర్ వద్దనే ఉన్నానని ఆమె చెప్పడాని బట్టి చూస్తే అపహరణకు గురైనట్లు ఆస్కారం లేదన్నారు. 200 మీటర్ల దూరం పోగానే బస్సు దిగిందని, తిరిగి మళ్లీ కొద్ది దూరంలో ఉన్న అదే బస్సును ఎక్కిందన్నారు. బస్సులోని వారు దిగలేదన్నారు. అందరినీ తనిఖీలు చేశామన్నారు. సీసీ కెమెరాలు పరిశీలిస్తామని పూర్తిస్థాయిలో విచారిస్తామని ఆయన తెలిపారు.